## సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సమీక్షలు



3లో

# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాలలో ఘనంగా ఓరియంటేషన్ కార్యక్రమం




3లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 258 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 12 సెప్టెంబర్ 2026



# రేవంత్ రెడ్డి, పొంగులేటి రాష్ట్రాన్ని దోచేస్తున్నారు

- రేవంత్ రెడ్డి, పొంగులేటి రాష్ట్రాన్ని దోచేస్తున్నారు
- రేవంత్ అధికారంలోకి వచ్చాక పెరిగిన దందాలు
- పరాకాష్ఠకు చేరిన భూ దందాలు, ల్యాండ్ కబ్జాలు
- అస్మదీయులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నారు
- గాంధీల పేరు చెప్పుకుని ఏలుతున్న గజదొంగలు
- రాష్ట్రంలో మరో సమాంతర రెవెన్యూ సామ్రాజ్యం
- సీఎం రేవంత్‌పై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
- 22ఏ జాబితా అనేది దురుద్దేశంతో చేసిన దుర్మార్గం
- 'భూ భారతి' పేరుతో ప్రజల భూములకు 'భూ హారతి'
- కేవలం భూములను కాజేయడమే పనిగా పెట్టుకున్నారు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్
- మంత్రి పొంగులేటి రాజీనామాకు హరీష్ రావు డిమాండ్
- తెలంగాణ భవన్‌లో 22ఏ భూ బాధితులతో సమావేశం

హైదారాబాద్,సెప్టెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్): తెలంగాణ భవన్‌లో సెక్షన్ 22ఏ భూ బాధితులతో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తమ్ముడు.. లెట్స్ డూ కుమ్ముడు అన్న రీతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మిగతా2లో...

# ఉద్యోగులకు ప్రమాద బీమా

- కోటి రూపాయల బీమా అందిస్తున్నాం
- ఒక్క రూపాయి ప్రీమియం లేకుండానే బీమా
- ఈ బీమాతో 12.91 లక్షల మందికి లబ్ధి
- అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి



హైదారాబాద్,సెప్టెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధాన మిచ్చారు. రాష్ట్ర ఖజానాపై, ఉద్యోగుల వేతనాలపై రూపాయి భారం పడకుండా, మానవీయ కోణంలో దేశంలోనే తొలిసారిగా రూ. కోటి దాకా ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగికి అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే వారి కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడుతుంది. అటువంటి కుటుంబాలకు జీవితకాల భరోసా కల్పించాలనే ఆలోచనతోనే ఈ పథకాన్ని తీసుకొచ్చాం" అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వం ప్రతి నెలా బ్యాంకుల ద్వారా జీతాలు చెల్లిస్తుందని, బ్యాంకర్లతో చర్చించి వారి వ్యాపార అభివృద్ధికి అనుగుణంగా ఇన్సూరెన్స్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నామని వెల్లడించారు. అందుకోసమే ప్రభుత్వం 16 ప్రముఖ బ్యాంకులతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని, ఈ మేరకు ఆర్థిక శాఖ జీవో నంబర్ 77ను జారీ చేసిందని వివరించారు.

మిగతా2లో...



# వికృత రూపాలతో పోటీతత్వం

- రష్యా అధ్యక్షుడు పుతిన్
- స్థానిక కరెన్సీల్లో వాణిజ్యం పెరగాలి : పెజెష్కియాన్
- ఆర్థిక వారధులను నిర్మిస్తున్న భారత్: బ్రిక్స్ బిజినెస్ ఫోరం సమావేశాల్లో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ ,సెప్టెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్): 20వ శతాబ్దం చివరి వరకు అగ్ర స్థానాల్లో వున్న దేశాల స్థానే కొత్తగా ఆవిర్భవిస్తున్న ఆర్థిక వ్యవస్థలు వచ్చి చేరుతున్నాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ చెప్పారు. ఈ పోటీ ఇప్పుడు వికృత రూపాలను అంటే సైనిక దాడులు, ఆంక్షల బెదరింపులు వంటి రూపాలను సంతరిం చుకుం టోందని వ్యాఖ్యానించారు. మిగతా2లో...

# అనలాగ్ పనీర్‌పై నిషేధం

### నాన్-డెయిరీ పనీర్‌పై ఏడాది పాటు నిషేధం: టీజీసేఫ్ కీలక నిర్ణయం



హైదరాబాద్ ,సెప్టెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్): ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలోఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో విచ్చలవిడిగా చెలామణి అవుతున్న నకిలీ, కృత్రిమ పనీర్‌పై తెలంగాణ సేఫ్టీ ఆఫ్ ఫుడ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉక్కుపాదం మోపింది. తెలంగాణ వ్యాప్తంగా నాన్-డెయిరీ, అనలాగ్, ఆర్టిఫిషియల్ పనీర్ తయారీ, విక్రయాలపై ఏడాది పాటు పూర్తి నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పనీర్ పేరుతో అనలాగ్ లేదా నాన్-డెయిరీ పదార్థాలను తయారు చేయడం, ప్రాసెసింగ్, ప్యాకింగ్, నిల్వ చేయడం, పంపిణీ, రవాణా, విక్రయించడంపై రాష్ట్రవ్యాప్తంగా కఠిన నిషేధం అమలులో ఉంటుందని అధికారులు మిగతా2లో...

# రైతులు కోరుకున్న పనిముట్లే అందిస్తున్నాం

- సబ్సిడీ సొమ్ము నేరుగా వారి ఖాతాల్లోకే బదిలీ : మండలిలో మంత్రి తుమ్మల



హైదారాబాద్,సెప్టెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్): రైతులు తమకు అవసరమైన వ్యవసాయ పనిముట్లను, తమకు నచ్చిన కంపెనీ నుంచి కొనుగోలు చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం యాంత్రీకరణ పథకాన్ని అమలు చేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు. శాసనమండలిలో శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధాన మిచ్చారు. తయారీదారులు, సరఫరాదారులు అందించే ఉత్పత్తులను ఫార్మ్ మెషినరీ ట్రైనింగ్ అండ్ టెస్టింగ్ ఇన్‌స్టిట్యూట్ లేదా కేంద్ర వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన సంస్థల వద్ద పరీక్షించిన మిగతా2లో...



# నాణ్యమైన విద్యే లక్ష్యం

- 'జెన్ ఆల్ఫా, జెన్ బీటా'కు సరిపడా విద్యా విధానం
- ప్రపంచంలోనే బెస్ట్ ప్రాక్టీసెస్ ను తీసుకొస్తున్నాం
- సలహాలు, సూచనలిస్తే స్వీకరిస్తాం
- ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన విద్యార్థుల సంఖ్య
- అదే విద్యాశాఖ మంత్రిగా నా పనితీరుకు నిదర్శనం : విద్యా వ్యవస్థలో సంస్కరణలపై స్వల్పకాలిక చర్చలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,సెప్టెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్): జెన్ ఆల్ఫా, జెన్ బీటా తరాలను కూడా దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో సరికొత్త విద్యా విధానాన్ని రూపొంది స్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మిగతా2లో...

# ఆర్మీ రిటైర్డ్ హవల్దారే నిందితుడు

- వీడిన ఆర్మీ ఆయుధాల చోరీ మిస్టరీ
- ఆయుధాలను స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నాం : వివరాలు వెల్లడించిన డీజీపీ సీవీ ఆనంద్



2లో

# వీఆర్ఏ కుటుంబాలకు న్యాయం చేస్తాం

- వీఆర్ఏ కుటుంబాలకు న్యాయం చేస్తాం :రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



2లో

# చెరువుల హద్దులకు రక్షణ కవచం

- నెల్లికల్ ఎత్తిపోతల పథకం నుంచి ప్రారంభం
- వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి
- 24 వేల ఎకరాల ఆయకట్టుకు జలాలు :శాసనమండలిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్,సెప్టెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్): చెరువుల పూర్తి నీటిమట్టం ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్) హద్దులను ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుతామని, జలవనరుల ఆక్రమణలను ఉపేక్షించబోమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం శాసనమండలిలో పలువురు సభ్యులు అడిగిన వివిధ ప్రశ్నలకు ఆయన ఆయన సమాధానమిచ్చారు. రాష్ట్రం ఏర్పడే నాటికి 2,150గా ఉన్న మత్స్య సహకార సంఘాల సంఖ్య ఆరు వేలకుపైగా పెరిగాయని చెప్పారు. వాటిలో సభ్యత్వం 6.5 లక్షలకు చేరిందన్నారు. మిగతా2లో...



### రామగుండం బీపీఎల్ భూములను వెనక్కి

# తీసుకుంటాం

- 1800 ఎకరాల స్వాధీనానికి ప్రయత్నాలు : మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్, 11(పిసిడబ్ల్యూ న్యూస్): రామగుండంలో బీపీఎల్ కు ఇచ్చిన 1800 ఎకరాలను తిరిగి తీసుకుంటామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం శాసనసభలో పలువురు సభ్యులు మిగతా2లో...

# ఉద్యోగులకు ప్రమాద బీమా

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగికి అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే వారి కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడుతుంది. అటువంటి కుటుంబాలకు జీవితకాల భరోసా కల్పించాలనే ఆలోచనతోనే ఈ పథకాన్ని తీసుకొచ్చాం" అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వం ప్రతి నెలా బ్యాంకుల ద్వారా జీతాలు చెల్లిస్తుందని, బ్యాంకర్లతో చర్చించి వారి వ్యాపార అభివృద్ధికి అనుగుణంగా ఇన్సూరెన్స్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నామని వెల్లడించారు. అందుకోసమే ప్రభుత్వం 16 ప్రముఖ బ్యాంకులతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని, ఈ మేరకు ఆర్థిక శాఖ జీవో నంబర్ 77ను జారీ చేసిందని వివరించారు. ఈ పథకం ద్వారా ఇప్పటికే 89 ఉద్యోగ కుటుంబాలకు ప్రమాద బీమా పరిహారాన్ని అందించినట్లు డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఇందులో సింగరేణిలో 50, విద్యుత్ శాఖ ఉద్యోగులు 15, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు 24 మంది ఉన్నారన్నారు. శాలరీ, పెన్షన్ అకౌంట్ ప్యాకేజీల ఆధారంగా బీమా ప్రయోజనాలు వర్తిస్తాయని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణం, శాశ్వత వైకల్యం సంభవిస్తే ఉచిత బీమా వర్తిస్తుందన్నారు. అంతేకాకుండా విమాన ప్రమాదంలో మరణిస్తే రూ. 2.20 కోట్ల నుంచి రూ. 3 కోట్ల వరకు కవరేజ్ లభిస్తుందని, సాధారణ ప్రమాద మరణానికి కూడా కొన్ని కేటగిరీల్లో రూ. 1.50 కోట్ల కంటే ఎక్కువ బీమా అందుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మొత్తం 12,91,046 మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల వ్యవస్థకు ఉచిత బీమా వర్తిస్తుందని వెల్లడించారు. ఇందులో 5,18,293 మంది రెగ్యులర్ ప్రభుత్వ సిబ్బంది ఉన్నారన్నారు. అలాగే 5,00,158 మంది తాత్కాలిక సిబ్బంది , 2,72,615 మంది పెన్షనర్లు కవర్ అవుతారని వివరించారు. ఈ పథకాన్ని మొదటిగా ఫిబ్రవరి 2024లో సింగరేణి ఉద్యోగులకు, ఆ తర్వాత జూన్ 2024 నుంచి విద్యుత్ శాఖ సిబ్బందికి ప్రారంభించి, ప్రస్తుతం రాష్ట్రంలోని కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులతో పాటు అందరికీ వర్తింపజేశామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ మేరకు అన్ని శాఖల అధిపతులకు, కార్యదర్శులకు కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని సభలో తెలిపారు.

# రేవంత్ రెడ్డి, పొంగులేటి రాష్ట్రాన్ని దోచేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెట్టాపట్టాల్‌వేసుకుని రాష్ట్రాన్ని దోచేసుకుంటున్నారని ఆరోపించారు. కొండల్, తొండల్, అనకొండల్ అంటూ రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల కొండల్ రెడ్డి, పొంగులేటి వర్గీయులను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో భూ దందాలు, ల్యాండ్ కబ్జాలు పరాకాష్ఠకు చేరాయని, అస్మదీయులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారికంగా ఒక రెవెన్యూ వ్యవస్థ ఉంటే.. తెరవెనుక అదృశ్య శక్తులతో కూడిన మరో సమాంతర రెవెన్యూ సామ్రాజ్యం నడుస్తోందని కేటీఆర్ సంచలన ఆరోపణ చేశారు. ఫైళ్లు ఎవరి ఆదేశాల మేరకు కదులుతున్నాయో, అసైన్డ్ భూములు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. లగచర్లలో తమ అల్లుడికి భూములు కట్టబెట్టడానికి గిరిజనుల పొలాలను గుంజుకున్నారని, హైదరాబాద్ చుట్టూ ఉన్న రూ. వేల కోట్ల విలువైన 10 వేల ఎకరాల భూములపై సీఎం రేవంత్ రెడ్డి కన్ను పడిందని విమర్శించారు. మూసీ ముసుగులోనూ, ఫ్యూచర్ సిటీ పేరుతోనూ పెద్ద ఎత్తున రియల్ దందాకు తెరలేపారని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో కొంగరకలాన్‌కు ఫాక్స్‌కాన్ వంటి దిగ్గజ కంపెనీ తెచ్చి ప్రాంతపు రూపురేఖలు మార్చితే, రేవంత్ రెడ్డి మాత్రం రూ. 200 కోట్ల విలువైన భూమిని తన తమ్ముడికి చెందిన కంపెనీకి కేవలం రూ. 7 కోట్లకే అడ్డికి పావుశేరు లెక్కన కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపించారు. రూ. 1,000 కోట్ల మాయాజాలానికి తెరతీసి కొంగరకలాన్ భూములను కాజేసే కుట్ర జరుగుతోందన్నారు. భూములు ఇచ్చేందుకు నిరాకరించిన సామాన్యుల స్థలాలను ఉద్దేశపూర్వకంగానే నిషేధిత జాబితా అయిన 22ఏ కింద పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాకముందు రియల్ ఎస్టేట్ రంగానికి ఎలాంటి భరోసా లేదని, కానీ కేసీఆర్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే నీరు, విద్యుత్ సమస్యలను తీర్చి భూముల విలువను ఊహించని స్థాయికి తీసుకెళ్లారని కేటీఆర్ గుర్తుచేశారు. ఒకప్పుడు ఎకరం రూ. 5 లక్షలు ఉన్న భూమి కేసీఆర్ హయాంలో రూ. 50 లక్షలకు పెరిగిందని, దీంతో ప్రజలు భూమిపై పెట్టుబడులు పెట్టేందుకు ధైర్యంగా ముందుకు వచ్చారని తెలిపారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో భూమి కనిపిస్తే బుక్క పెట్టు.. జాగా కనిపిస్తే పాగా వేయ్ అనే చందంగా దందాలు నడుస్తున్నాయని విమర్శించారు. గాంధీల పేరు చెప్పుకుని రాష్ట్రాన్ని ఏలుతున్న లీడర్లు గజదొంగల్లా మారారని ఆరోపించారు. గతంలో ధరణి పోర్టల్‌లో బయోమెట్రిక్ వేలిముద్ర పడితే తప్ప అంగుళం భూమి కూడా మారేది కాదని, కానీ నేటి కాంగ్రెస్ భూభారతి అవతారంలో భూముల గోల్‌మాల్‌ను యథేచ్ఛగా నడిపిస్తున్నారని ధ్వజమెత్తారు. సెక్షన్ 22ఏ ఆధారంగా ఓ ముఠాను ఏర్పాటు చేసుకుని అమాయక ప్రజల ఆస్తులను గుంజుకుంటున్న ఈ కుంభకోణంపై ప్రభుత్వం తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బాధితుల తరఫున బీఆర్ఎస్ పోరాడుతుందని, ప్రభుత్వం చేస్తున్న ఈ అక్రమాలపై న్యాయపరంగా, ప్రజాక్షేత్రంలోనూ నిలదీస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన నిషేధిత భూముల జాబితా (22ఏ) వివాదంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 22ఏ జాబితాలో ప్రజల భూములను చేర్చడం కేవలం సాంకేతిక పొరపాటు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే దురుద్దేశంతో చేసిన పెద్ద దుర్మార్గమని ఆయన ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 వేల ఎకరాల పాలిటెక్నిక్ కళాశాలల భూములపై ప్రభుత్వం కన్నేశందని ఆరోపించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ఫోన్ చేస్తే చాలంటూ ప్రచారం చేసుకున్నారని, కానీ బాధితులు నేరుగా వెళ్లి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసినా ఎలాంటి న్యాయం జరగడం లేదని విమర్శించారు.

# నాణ్యమైన విద్యే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఆ వ్యవస్థలోకి ప్రపంచంలోనే బెస్ట్ ప్రాక్టీసెస్ ను తీసుకొస్తున్నామని ఆయన చెప్పారు. శుక్రవారం శాసన సభలో విద్యా వ్యవస్థలో సంస్కరణలపై నిర్వహించిన స్వల్పకాలిక చర్చలో సీఎం మాట్లాడారు. తెలంగాణ విద్యా విధానంపై సభలో చర్చ జరగడం ఒక శుభ పరిణామమని అన్నారు. చర్చ సందర్భంగా సభ్యుల నుంచి వచ్చే సూచనలపై సమీక్షించి తగిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్ని స్తుందని హామీ ఇచ్చారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రెండు అంశాలను ప్రాధాన్యతగా తీసుకున్నారని గుర్తు చేశారు. దేశంలోని ఏ విద్యా సంస్థ అయినా నెహ్రూ వేసిన పునాదులపైనే నిర్మితమైందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న చాలా యూనివర్సిటీలు ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన వేనని తెలిపారు. విద్య ఒక్కటే ప్రజల జీవితాల్లో వెలుగును తీసుకొస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సీపెక్ సర్వేలో సామాజిక వెనుకబాటుకు ఆస్తులు, అంతస్తులు కాకుండా విద్య లేకపోవడమే కారణమని తేలిందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు.

ప్రపంచంతో పోటీ పడాలంటే విద్యా విధానంలో తీసుకు రావాల్సిన అంశంపై చర్చించాల్సిన అవసరం ఉందని అభి ప్రాయపడ్డారు. ఆ దిశగా విద్యా కమిషన్ ఏర్పాటు చేశామనీ, ఆ కమిషన్ ఇచ్చిన నివేదికను పరిశీలిం చినట్టు తెలిపారు.

అనంతరం కె. కేశవరావు నేతృత్వం లో కమిటీని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఆ కమిటీకి సభ్యులు సలహాలు, సూచ నలు అందిస్తే ప్రభు త్వం స్వీకరిం చేందుకు సిద్ధం గా ఉందని స్పష్టం చేశారు. విద్య కోసం బడ్జెట్ ను 15 శాతానికి పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 2023-24 బడ్జెట్ లో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖ కు రూ.19,093 కోట్లు కేటాయిస్తే, తమ ప్రభుత్వం 2024-25 బడ్జెట్ లో రూ.21,292 కోట్లు కేటాయించిందని గుర్తుచేశారు. దానిని 2025-26 బడ్జెట్ లో రూ.23,108 కోట్లకు, 2026-27 బడ్జెట్ లో రూ. 26,647 కోట్లకు పెంచినట్టు తెలిపారు.కేవలం మూడేండ్లలో విద్యా శాఖ బడ్జెట్ ను రూ.7,554 కోట్లకు పెంచామని వివరించారు. విద్యా శాఖకు పూర్తి స్థాయి మంత్రి లేరని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శిం చడాన్ని ప్రస్తావి స్తూ, ముఖ్య మంత్రి ఆ శాఖను నిర్వ హిస్తున్నా రంటే అది అత్యంత ప్రధాన మైనదని అర్థమని సీఎం తెలిపారు.ముఖ్య మంత్రిగా తాను విద్యపై సమీక్షిస్తే ఆ సమీక్షలో మొత్తం వ్యవస్థ ఉంటుందని చెప్పారు.ఆ మాత్రం తేడా కూడా సభ్యునికి తెలియకపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. తనకు విద్యా శాఖపై ఒక ప్యాషన్ ఉందని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లో నే ఉందని, తలరాతలు మార్చేది విద్యా అని నమ్మి విద్యా శాఖ తన దగ్గర పెట్టుకున్నానని వివరణ ఇచ్చారు. ప్రపంచంలోనే బెస్ట్ ప్రాక్టీసెస్ ను తీసుకొచ్చే క్రమంలో కొన్ని నిర్ణయాలు చేసినప్పుడు కొన్ని వివాదాలు తలెత్తుతాయంటూ, అలాంటిదే పాలిటె క్నిక్ కాలేజీలకు సంబంధించిన జీవో ఎంఎస్ నెం.97 అని సీఎం ఉదహరించారు.

## చెరువుల హద్దులకు రక్షణ కవచం

(మొదటి పేజీ తరువాయి)

అన్ని చెరువులకు పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే సుమారు 44 వేల చెరువులకు జియో ట్యాగింగ్ పూర్తయిందని మంత్రి తెలిపారు. నల్లగొండ జిల్లాలోని నెల్లికల్ ఎత్తిపోతల పథకాన్ని 2027 డిసెంబర్ నాటికి సంపూర్ణంగా పూర్తి చేసి, సుమారు 24 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని మంత్రి తెలిపారు. తొలి దశలో వచ్చే ఏడాది జూన్ నాటికి 7,800 ఎకరాలకు, మిగిలిన సుమారు 16 వేల ఎకరాలకు డిసెంబర్ నాటికి నీరందిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టు కోసం రూ.25.42 కోట్లు మాత్రమే విడుదల చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే రూ.310.681 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. మంత్రిగా తాను రెండు సార్లు ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించానని చెప్పారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రస్తుతం అందిస్తున్న బియ్యం, గోధుమలు, చక్కెరతోపాటు మరికొన్ని నిత్యావసర సరుకులను పంపిణీ చేసే ప్రతిపాదనను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు.

## వికృత రూపాలతో పోటీతత్వం

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం ప్రపంచంలో నిర్మాణాత్మకమైన, వ్యవస్థా గతమైన మార్పులకు లోనవుతోందని పుతిన్ అన్నారు. 20వ శతాబ్దం ద్వితీయా ర్థంలో ఆర్థిక అభివృద్ధికి అగ్రగామిగా నిలిచిన దేశాల స్థానే క్రమేపీ నూతన అభివృద్ధి చోదక శక్తులు ఆక్రమిస్తున్నాయని పుతిన్ పేర్కొ న్నారు. అయితే ఈ దేశాలు ఇంకా బాగా అభివృద్ధి చెందిన మౌలిక సదుపాయాలను, సాంకేతి కతను, శాస్త్రీయ అవకాశాలను కలిగివు న్నాయనే వాస్తవాన్ని మనం గుర్తిం చాలన్నారు. మానవాళి స్వభావం, ఆర్థిక వ్యవస్థ రెండూ మార్పు చెందుతునే వుంటా యన్నారు. ఈ మార్పుతో పాటూ రష్యాకు చెందిన పశ్చిమ దేశాల పోటీదారులు తమ పూర్వపు పోటీ తత్వాన్ని తిరిగి సముపార్జిం చుకునేందుకు శాయశక్తులా పనిచేస్తున్నారని పుతిన్ పేర్కొన్నారు. అయితే ఈ పోటీతత్వం అనేది చాలాసార్లు వికృత చేష్టలతో ముడిపడి వుంటుందన్నారు. భౌతిక దాడులకు దిగడం, చమురు పైప్‌లైన్లు ధ్వంసం చేయడం, అంతర్జాతీయ రవాణా కారిడార్లను అడ్డుకోవడం,సముద్రపు నౌకలను స్వాధీనం చేసుకోవడం, అక్రమంగా ఇతరత్రా ఆంక్షలు విధించడం వంటి చర్యలకు దిగుతూంటారని అన్నారు. **స్థానిక కరెన్సీల్లో వాణిజ్యం పెరగాలి : పెజెష్కియాన్** అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కేవలం కొన్ని దేశాలపైనే ఆధారపడడం వల్ల ఎదురయ్యే ముప్పులు, ప్రమాదాల గురించి ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రముఖంగా పేర్కొన్నారు. స్థానిక కరెన్సీల్లో బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్యం పెరగాలని పిలుపిచ్చారు. ఆర్థిక భద్రతను దేశ, ప్రాంతీయ భద్రత నుండి ఎలా వేరుచేయలేమో తమ దేశంపై అమెరికా, ఇజ్రాయిల్ జరిపిన దాడులు రుజువు చేశాయని అన్నారు. రాజకీయంగా ఒత్తిడి తీసుకురా వడానికి ఆర్థిక సాధనాలను ఉపయోగించడం పెరిగిందని అన్నారు. ఈనాడు ప్రపంచం ఎదుర్కొంటున్న ఈ సవాళ్ళకు బ్రిక్స్ దేశాల స్పందన ఎలా వుండబోతోందో చెప్పాలని ఆయన అక్కడ వున్న నేతలను ఉద్దేశించి ప్రశ్నించారు. ఒక ఆర్థిక సాధనంపై లేదా సాంకేతికతపై గుత్తాధిపత్యాన్ని ప్రదర్శించడం ద్వారా ఏ దేశమూ మరో దేశం యొక్క చట్టబద్ధమైన వాణిజ్యాన్ని దెబ్బతీయలేని వాతావరణాన్ని బ్రిక్స్ సృష్టించాలని ఆయన కోరారు.

# అనలాగ్ పనీర్‌పై నిషేధం

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. పాలతో కాకుండా రసాయనాలు,వెజిటబుల్ ఆయిల్స్, ఇతర కృత్రిమ పదార్థాలతో చేసే అనలాగ్ పనీర్ ప్రజారోగ్యానికి తీవ్ర హాని కలిగిస్తుండటంతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ నిషేధాజ్ఞలు 2026 సెప్టెంబర్ 10 నుంచి తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయని టీజీ సేఫ్ ప్రకటించింది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్-2006 లోని సెక్షన్ 30(2)(ఏ) కింద ఆధారాలు లభించినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి నకిలీ, అనలాగ్ పనీర్‌ను విక్రయించినా, నిల్వ చేసినా ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తప్పవని టీజీ సేఫ్ అధికారులు హెచ్చరించారు.

# ఆర్మీ రిటైర్డ్ హవల్దారే నిందితుడు

**హైదరాబాద్,సెప్టెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):**దేశంలోనే సంచలనం రేపిన మద్రాస్ ఆర్మీ రెజిమెంట్ లోని ఆయుధాగారం నుంచి భారీ ఎత్తున ఆయుధాల చోరీ మిస్టరీని రాష్ట్ర పోలీసులు ఛేదించారు. చోరీకి పాల్పడ్డ ఆర్మీ రిటైర్డ్ హవల్దార్‌ను అరెస్ట్ చేయడంతో పాటు చోరీ అయిన ఆయుధాలను స్వాధీన పర్చుకున్నారు. రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. 'బొల్లారంలోని మద్రాస్ రెజిమెంట్‌లో హవల్దారుగా పనిచేసిన ఉప్పుతోళ్ళ మల్లేష్ ఈ ఏడాది జూన్ నెలలో రిటైర్డ్ అయ్యారు. ప్రవర్తన సరిగా లేకపోవడంతో పాటు అనారోగ్య కారణాల వల్ల ఉన్నతాధికారులు ఆయనను ఉద్యోగం నుంచి తొలగించారు. మద్రాస్ రెజిమెంట్ ఆయుధాగారాల నుంచి 7 పిస్టళ్లు , 4 ఏకే 47, ఇన్సాస్, మందుగుండు సామాగ్రి చోరీ జరిగిందని ఆగస్టు 30న ఆర్మీ అధికారులు ఫిర్యాదు చేయడంతో కేసును నమోదు చేసుకొని దర్యాప్తును ప్రారంభించాం. సమస్య తీవ్రత దృష్ట్యా రాష్ట్ర పోలీసులతో పాటు ఆర్మీ ఇంటెలిజెన్స్ అధికారులు, ఎన్ఐఏ అధికారులు రంగంలోకి దిగి దర్యాప్తును ప్రారంభించారు. రాష్ట్ర పోలీసు దర్యాప్తు బృందాలు బొల్లారంలోని ఘటనా స్థలాన్ని సందర్శించి అన్ని కోణాల్లో విచారణ ప్రారంభించాయి.ఆయుధాగార ఇన్‌చార్జీలు వినోద్ నాయర్, మధు నాయర్లతో పాటు సెక్యూరిటీ గార్డ్స్, ఆ ప్రాంత పర్యవేక్షక ఆర్మీ అధికారులను ప్రశ్నించారు. ఆ సమయంలోనే వచ్చిన సమాచారం మేరకు జూన్ లో రిటైర్డ్ అయిన హవల్దార్ మల్లేష్ కదలికలపై దృష్టి సారించాం. మా దగ్గర ఉన్న ఆధారాలతో నిందితుడి కదలికల గురించి ప్రశ్నించాం. వాస్తవాలు చెప్పకుండా అతడు దాచిపెట్టాడు. తొలుత విచారణ కోసం మేం పిలిస్తే రాలేదు. ఫోన్ కాల్ లిస్ట్, వాట్సప్ చాటింగ్‌లు డిలీట్ అయ్యాయి. ఆ తర్వాత మల్లేశ్‌ను ప్రశ్నిస్తున్నప్పుడు ఆయన ముఖంలో చెమటలు పట్టి భయం కనిపించింది. కేసు తీవ్రతను ఆయన భార్యకు వివరించాం. ఆమె గట్టిగా ప్రశ్నించడంతో నిందితుడు నిజం అంగీకరించాడు. చోరీ చేసిన ఆయుధాలను నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని స్వగ్రామానికి తీసుకెళ్లి గుంతతీసి పాతిపెట్టాడు. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు వాటిని స్వాధీనం చేసుకున్నాం" అని డీజీపీ వివరించారు.

# వీఆర్ఏ కుటుంబాలకు న్యాయం చేస్తాం

**హైదరాబాద్,సెప్టెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏ వారసు లకు న్యాయం చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం శాసనమండలిలో సీపీఐ సభ్యులు నెల్లికంటి సత్యం అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. జీవో నెంబర్ 81 ప్రకారం మిగిలిన 3,797 మంది వీఆర్ఏ వారసులను ఉద్యోగంలోకి తీసుకునేం దుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కొన్ని న్యాయపరమైన చిక్కులు, ఇతర సమస్యల ను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని సభకు వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు నీడ కల్పిస్తున్నట్టు పొంగులేటి తెలిపారు. కాంగ్రెస్ సభ్యులు మహేశ్‌కుమార్ గౌడ్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ రాష్ట్రంలోని రూరల్ ఏరియాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకం ఫేజ్-1 కింద 4.5 లక్షలు, ఫేజ్-2 కింద 2.5 లక్షలు మంజూరు చేసి నట్టు సభకు తెలిపారు. ప్రతి నియోజక వర్గానికి రెండు విడతల్లో 5,500 ఇండ్లను అందించ నున్న ట్టు తెలిపారు. అర్బన్ ఏరియాల్లో మొదటి సారిగా హైదరాబాద్‌లో లక్ష ఇండ్లను టవర్ల రూపంలో నిర్మించనున్నట్టు వెల్లడించారు. త్వరలో కరీంనగర్, వరంగల్, ఖమ్మం మొదలగు కార్పొరేషన్లలో ఈ పథకాన్ని వర్తింప జేయనున్నట్టు తెలిపారు. దేశంలోని అనేక రాష్ట్రాలకు ఇండ్ల పథకాలకు ఆర్థిక సాయం అందిస్తున్న కేంద్రం తెలంగాణకు మాత్రం మొండి చేయి చూపించిందని విమర్శించారు.

# రామగుండం బీపీఎల్ భూములను వెనక్కి తీసుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

అడిగిన వివిధ ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా బీపీఎల్ భూములపై కోర్టులో కేసు నడుస్తోందని తెలిపారు. ఈ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఫ్యూచర్ సిటీని గ్లోబల్ సిటీగా మార్చుతామన్నారు. హైదరబాద్- బెంగళూరు హైవేని డిఫెన్స్ కారిడార్‌గా మార్చనున్నట్టు వెల్లడించారు. రైజింగ్ తెలంగాణలో వరంగల్‌కు ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్‌హెచ్ 163 ఇండస్ట్రియల్ కారిడార్‌పై తమ దృష్టి ఉందన్నారు. దావోస్‌లో రూ.2 లక్షల కోట్ల విలువ చేసే ఏడు ఎంఒయులు జరిగాయనీ, రైజింగ్ సమ్మిట్‌లో రూ.3.82 లక్షల కోట్ల పెట్టుబడి ఒప్పందాలు నమోదయ్యాయని వివరించారు. మొత్తంగా రూ.5.8 లక్షల కోట్ల పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారనీ, అయితే వారి ఫైనాన్సియల్ క్లోజర్‌తో ఈ పెట్టుబడులు ముడిపడి ఉంటాయని తెలిపారు.

# రైతులు కోరుకున్న పనిముట్లే అందిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

తర్వాతే రైతులకు సరఫరా చేస్తున్నామని తెలిపారు.యాంత్రీకరణ పథకం కింద రైతులకు అందించే పరికరాలు వారు కోరుకున్న విధంగా లభించడం లేదనీ, సబ్సిడీపై అందించే యంత్రాలకు, మార్కెట్లో లభించే యంత్రాలకు తేడా ఉంటుందని ఎమ్మెల్సీ సత్యం ప్రస్తావించారు. సబ్సిడీ పరికరాలకు ఇచ్చే కొటేషన్ ధరలు, మార్కెట్ ధరల మధ్య వ్యత్యాసం ఉంటోందని పేర్కొన్నారు. డిమాండ్ ఉన్న యంత్రాలను ఎక్కువగా అందించాలని, డ్రోన్లను కూడా అధిక సంఖ్యలో అందించాలని కోరారు.దీనిపై మంత్రి తుమ్మల స్పందిస్తూ, ఎమ్మెల్సీ ప్రస్తావించిన అంశాలు గతంలో ఉన్న పరిస్థితులకు సంబంధించినవనీ, ప్రస్తుతం ఆ విధానం లేదని స్పష్టం చేశారు. రైతులు తమకు నచ్చిన పనిముట్టును, తమకు నచ్చిన కంపెనీ నుంచి కొనుగోలు చేసుకునే విధంగా ప్రస్తుత యాంత్రీకరణ విధానాన్ని రూపొందించామని తెలిపారు. రైతులు కోరుకునే విధంగా వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉండేలా ఎంప్యానెల్‌మెంట్ కమిటీలో వారికి కూడా భాగస్వామ్యం కల్పించినట్టు తెలిపారు. రైతులకు అందాల్సిన సబ్సిడీ మొత్తాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేస్తున్నామని చెప్పారు. **ఇమామ్‌ల వేతనం పెంపు పరిశీలనలో ఉంది.... : ?మైనార్టీ శాఖ మంత్రి అజారుద్దీన్** ఇమామ్, మౌజమ్‌ల గౌరవ వేతనం పెంపు పరిశీలనలో ఉందని మైనార్టీ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ తెలిపారు. శాసనమండలిలో శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ప్రస్తుతం వారి గౌరవ వేతనం రూ.5 వేలుగా ఉందని తెలిపారు. గౌరవ వేతనం అందని ఇమామ్, మౌజమ్‌లకు సంబంధించి సమాచారాన్ని ఇస్తే వారికి కూడా అందజేస్తామని పేర్కొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాలలో ఘనంగా ఓరియంటేషన్ కార్యక్రమం

### లక్ష్యాన్ని నిర్దేశించుకుని కృషి చేస్తే విజయం సాధ్యం: ఆర్డీఓ డీఎస్ వెంకన్న

**పరకాల, సెప్టెంబర్ 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** పరకాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పరకాల ఆర్డీఓ డీఎస్ వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించే దిశగా నిరంతరం కృషి చేయాలని సూచించారు. లక్ష్యం వైపు గురిపెట్టి అనువైన సాధన చేస్తే అనుకున్న విజయాన్ని సాధించవచ్చున్నారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి. సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఈ ఏడాది కళాశాలలో అత్యధిక సంఖ్యలో అడ్మిషన్లు జరగడం, నూతన భవనం అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. 2008లో స్థాపించబడిన కళాశాల ప్రగతి, అభివృద్ధి, అడ్మిషన్ల పెంపునకు అధ్యాపకులు చేసిన కృషిని వివరించారు. కళాశాలలో అందుబాటులో ఉన్న వివిధ కోర్సుల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.విశిష్ట అతిథిగా పాల్గొన్న పరకాల సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అవకాశాలు వాటంతట




అవే రావని, విద్యార్థి దశలోనే కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలనే లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని అన్నారు. గట్టి సంకల్పంతో లక్ష్యం వైపు ముందుకు సాగితే ఏదైనా సాధించగలరని విద్యార్థులకు సూచించారు.వివిధ విభాగాల అధిపతులు విద్యార్థులకు కళాశాల, కోర్సులు, విద్యా అవకాశాలపై అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, వివిధ కార్యక్రమాలతో ఉత్సాహంగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లయ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎలిషాల అశోక్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ విభాగాధిపతి డాక్టర్ టి. కల్పన, అధ్యాపకులు డాక్టర్







బి. విజయపాల్ రెడ్డి, డాక్టర్ పావని, డాక్టర్ కె. జగదీశ్ బాబు, డాక్టర్ టి. భీమ్‌రావు, బి. మహేంద్రరావు, ఎం. సమ్మయ్య, రాజశ్రీ, డాక్టర్ ఆర్. ఈశ్వరయ్య, కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ జి. రాజేశ్వర్ కుమార్, డాక్టర్ డి. సంజయ్ కుమార్, డాక్టర్ స్వప్న, అలేఖ్యతో పాటు అధ్యాపకేతర సిబ్బంది, ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సమీక్షలు

### ● అధికారులకు కీలక ఆదేశాలు

**కల్లూరు, సెప్టెంబరు 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :**కల్లూరు సబ్ డివిజన్‌లో వివిధ ప్రభుత్వ కార్యక్రమాల పురోగతి, ఎన్నికల ప్రక్రియ, వినాయక చవితి వేడుకల నిర్వహణపై సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఐఏఎస్ శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. **ఎస్ఐఆర్ విచారణల పరిశీలన** పెనుబల్లి మండలం చింతగూడెం గ్రామంలో ప్రత్యేక సమగ్ర సవరణ 2026 స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా అనామలీస్, నో మ్యాపింగ్ కేసులకు సంబంధించి నిర్వహిస్తున్న విచారణలను సబ్ కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓటర్ల వివరాలు, సంబంధిత రికార్డుల పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియను పరిశీలించి.. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా విచారణలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.



**ఎస్ఆర్ఎల్ఐపి పనులపై సమీక్ష** కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎస్ఆర్ఎల్ఐపి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అవార్డు విచారణలు, ప్రాథమిక నోటిఫికేషన్, డిక్లరేషన్ ప్రొసీడింగ్స్ తదితర ప్రక్రియల పురోగతిని సమీక్షించారు. పెండింగ్ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. **వినాయక చవితిపై సమన్వయం** వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ స్థాయి శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యలు, పరస్పర సమన్వయం, ప్రజలకు అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులకు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పండుగ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఆలయ భూములపై కన్నేసిన దళారులు.

### - ఆలయ ,ప్రభుత్వ భూముల కబ్జాపై భగ్గుమన్న గ్రామస్థులు.

### - భూములపై సర్వే జరిపి అక్రమార్కులపై కఠినచర్యలు తీసుకోవాలని సర్పంచ్ సునీత వీరారెడ్డికివినతి అందజేత


**తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** కనుచూపుమేరలో ఖాళీ స్థలం కనబడితే కబ్జాదారుల కన్ను ఆ ప్రాంతంలోనే పడుతుంది. దేవుడు మాన్యంలో కబ్జా చేస్తే ఎవరు చూస్తారు అనుకునేవాళ్లు వారికి తోడుండే బడా బాబుల కన్ను ఆ ఖాళీ స్థలం పైనే పడుతుంది. అదే తరహాలో మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ మండలంలోని అమ్మాపురం గ్రామంలో గల విలువైన ఆలయ మరియు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతుండటంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం అమ్మాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో భూముల పరిరక్షణపై ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు స్థానిక శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేసి స్థానిక క్వారీకి విక్రయించారని గ్రామస్థులు బహిరంగంగా ఆరోపించారు. దీనితో పాటు అత్యంత




పవిత్రమైన శ్రీరాముని ఆలయ భూములు సైతం అన్యాక్రాంతమయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆలయ భూములను రక్షించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. మరోవైపు గ్రామంలోని ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం గ్రామ ప్రజలంతా ఏకమై స్థానిక గ్రామ సర్పంచ్ సునీత వీరారెడ్డికి ఒక లిఖితపూర్వక వినతి పత్రాన్ని సమర్పించారు. గ్రామంలోని సర్వే నెంబర్ 7 లో గల పోరంబోకు సీతాముని గుట్ట భూమి అలాగే సర్వే నెంబర్ 9 లో ఉన్న కుంట భూమి ప్రభుత్వ రికార్డుల ప్రకారం ప్రభుత్వానికే చెందుతాయని వారు వినతి పత్రంలో స్పష్టం చేశారు. కొందరు స్వార్థపరులు ఈ ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకుని అవి తమ సొంత భూములంటూ నమ్మబలుకుతూ ఇతరులకు విక్రయి స్తున్నారని సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై సర్పంచ్ వెంటనే స్పందించి సంబంధిత ఉన్నతాధి కారులతో మాట్లాడి సర్వే నెంబర్ 7 ,9 భూములను తక్షణమే సర్వే చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ భూముల హద్దులను ఖచ్చితంగా నిర్ధారించి సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను అక్రమంగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని యం. విక్రమ్ రెడ్డి, కే. అచ్చిరెడ్డి, జె.జగన్, యం. మహబూబ్ రెడ్డి,యం. సురేష్, కే. రమేష్, బి. వీరేష్,యం. ఉపేందర్, యం.రాజు , మెరుగు సమ్మయ్య మరియు గ్రామ ప్రజలు సంతకాలతో కూడిన ఈ వినతి పత్రం ద్వారా గట్టిగా డిమాండ్ చేశారు.

# ఉన్మత్త భైరవ దేవాలయంలో మహా పాలాభిషేకం





**హనుమకొండ, సెప్టెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ పద్మాక్షి రోడ్ మారుతి హిల్స్ లో గల శ్రీ వారాహి సహిత ఉన్మత్త భైరవ దేవాలయంలో శుక్రవారం శ్రావణమాసం ముగింపు పొలాల అమావాస్య సందర్భంగా దేవాలయంలోభక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా మహా పాలాభిషేకం నిర్వహించారు.108 లీటర్ల ఆవుపాలతో పాలాభిషేకం అమ్మవారికి స్వామివారికి భక్తులు సమర్పించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు వీరభద్రనాథ్ మాట్లాడుతూ ఈ అమావాస్య ఎంతో శక్తివంతమైనదని, వందేళ్లకు ఒకసారి వచ్చే ఈ అమావాస్య రోజుభక్తిశ్రద్ధలతోటి భక్తులు పాల్గొని కూష్మాండ దీపం, మిరియాల దీపం, నారీకేల దీపాలు పెట్టి వారి భక్తిని చాటుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మవారికి, స్వామివారికి అంతంత వైభవంగాఅలంకరణ, మహా హారతి, అన్నదాన ప్రసాదందేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# లడ్డూ విజయాల్లో 'సోను భాయ్' హవా

### ● లడ్డు వేలంలో సోను భాయ్‌కు ప్రత్యేక గుర్తింపు ● గణేశ్ ఉత్సవాల్లో

### వరుస విజయాలతో ప్రత్యేక గుర్తింపు.. 7 సార్లు లడ్డూ విజేతగా ప్రచారం




**హైదరాబాద్ సెప్టెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్) :** గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో లడ్డూ వేలం అంటేనే ఉత్కంఠకు, భక్తి భావానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ నేపథ్యంలో హరి బౌలి డివిజన్‌కు చెందిన సోను భాయ్ (రాకేష్ గైక్వాడ్) వరుస లడ్డూ విజయాలతో ప్రత్యేకంగా వినిపిస్తోంది.గజేంద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రచార పోస్టర్‌లో 2019, 2020, 2021, 2022, 2023, 2024 సంవత్సరాల్లో లడ్డూ విజయాలు సాధించినట్లు పేర్కొన్నారు. అలాగే 2025లో లడ్డూ మరియు డబుల్ హ్యాట్రిక్‌తో కలిపి 7 సార్లు విజేతగా, మొత్తం రూ.1,72,000 విలువైన విజయాన్ని నమోదు చేసినట్లు పోస్టర్‌లో ప్రచురించారు.భక్తి, సేవా కార్యక్రమాలతో పాటు గణేశ్ ఉత్సవాల్లో చురుకైన భాగస్వామ్యంతో సోను భాయ్ గుర్తింపు పొందుతున్నారని ఆయన అభిమానులు పేర్కొంటున్నారు. వరుసగా లడ్డూ వేలాల్లో విజయాలు సాధించడం తనకు గర్వకారణమని, గణనాథుడి ఆశీస్సులుగానే భావిస్తున్నాననే సందేశాన్ని ఆయన అనుచరులు వ్యక్తం చేస్తున్నారు.ఒక్కసారి కాదు వరుస విజయాలు!లడ్డూ వేలంలో సోను భాయ్ కు ప్రత్యేక గుర్తింపు ఆ గణనాథుని ఆశీస్సులతో అన్నిటా విజయం సాధించాలని రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో హరిబౌలి డివిజన్ లో టిఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఈ సందర్భంగా అన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లపై కోమటిరెడ్డి పరిశీలన..




**కొత్తపల్లి, సెప్టెంబర్ 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** కొత్తపల్లిలో వినాయక నిమజ్జనానికి ఏర్పాటు చేస్తున్న ప్రదేశాన్ని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. గతంలో వినాయక నిమజ్జనం నిర్వహించిన ప్రాంతానికి సంబంధించిన భూమి పట్టాదారు కోర్టును ఆశ్రయించడంతో ఈసారి ప్రత్యామ్నాయ ప్రాంతంలో నిమజ్జన ఏర్పాట్లు చేయాల్సి వస్తోందని తెలిపారు. నూతన నిమజ్జన ప్రదేశంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను కోరారు.భక్తుల రాకపోకలకు, వాహనాల పార్కింగ్‌కు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యంతో పాటు భద్రతా చర్యలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.వినాయక నిమజ్జనం ప్రశాంతంగా, సౌకర్యవంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు.

# శ్రీ వాసవి అన్నపూర్ణ సేవా సమితి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



**గంగాధర సెప్టెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం శ్రీ వాసవి అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్య రోజున సుమారు 400 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించుచున్నాము. ఈరోజు మొదటి వార్షికోత్సవం సందర్భంగా దాతలు అందరూ ఇట్టి కార్యక్రమానికి పాల్గొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. భజన కార్యక్రమం చేస్తూ వాసవి మాత పారాయణం చేసి ఆనందం పొందినారు. దాతలు మాట్లాడుతూ గత సంవత్సరం లాగా నిరంతరం కొనసాగాలని కోరుచున్నామని చెప్పారు. ఇట్టి కార్యక్రమానికి శ్రీ వాసవి అన్నపూర్ణ సేవా సమితి సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేసినారు.



# ఉద్యమకారుల త్యాగాలకు గుర్తింపు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదే

**తెలంగాణ ఉద్యమకారుల అంశం అసెంబ్లీలో జరిగే సమావేశాలల్లో ప్రస్తావనకు రాకపోవడం ఆందోళనకరం**

**ఆరవ గ్యారంటీ హామీ అమలుకు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయాలి**

**ప్రజా సమస్యలను పక్కనబెట్టి సభలో రగడ సరికాదు**

**ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ, దళిత (బహుజన శ్రామిక విముక్తి) సిపియు ఎస్ఐ, డిబిఎస్వి, వరంగల్ ఉమ్మడి జిల్లాల కార్యదర్శి గడ్డం శరత్:**

**హనుమకొండ, సెప్టెంబరు 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :**తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సాగిన ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు, విద్యార్థి ఉద్యమకారులకు, కవులు, రచయితలు, కళాకారులకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించి వారి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తక్షణమే చేపట్టాలని ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ, దళిత (బహుజన శ్రామిక విముక్తి) వరంగల్ ఉమ్మడి జిల్లాల కార్యదర్శి గడ్డం శరత్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు ఆరవ గ్యారంటీలో ఇచ్చిన హామీని అమలు చేసేందుకు ప్రస్తుత శాసనసభ సమావేశాల్లో ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఆయన కోరారు. తెలంగాణ సాధన కోసం మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు ఉద్యమకారులు ఎన్నో త్యాగాలు చేశారని గడ్డం శరత్ గుర్తుచేశారు. రాష్ట్ర సాధనలో అమరులైన అమరవీరులకు నివాళులర్పిస్తూ, వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఉద్యమకారులు, కవులు, రచయితలు, కళాకారులకు కనీస జీవనభృతి, గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమకారుల సంక్షేమంపై గత ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. గత శాసనసభ సమావేశాల్లో ఒక విజయశాంతి మినహా మిగతా ప్రజాప్రతినిధులు ఉద్యమకారుల పక్షాన మాట్లాడకపోవడం విచారకరమన్నారు ప్రస్తుతం జరుగుతున్న సమావేశాల్లోనైనా ఈ అంశంపై సమగ్ర చర్చ జరిపి ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. విలువైన సమయాన్ని వృధా చేస్తూ,ప్రజల గొంతుకగా శాసనసభ ఉండాల్సింది పోయి ప్రజల ఓట్లతో ఎన్నికైన ప్రతినిధులు శాసనసభలో ప్రజల తరఫున మాట్లాడాలని గడ్డం శరత్ అన్నారు. అధికార, ప్రతిపక్ష సభ్యులు పరస్పరం ఆరోపణలు చేసుకోవడం, వ్యక్తిగత విమర్శలు చేయడం, అసభ్య పదజాలంతో దూషించుకోవడం, నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. శాసనసభ అధికారపక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా ప్రజల సమస్యలను చర్చించాల్సిన అత్యున్నత ప్రజావేదిక అని అన్నారు. సభలో జరుగుతున్న పరిణామాలు ప్రజాస్వామ్య వ్యవస్థపై ఆందోళన కలిగించేలా ఉండకూడదన్నారుఇది కేవలం ప్రతిపక్షం తప్పు అని గానీ, కేవలం అధికారపక్షం తప్పు అని గానీ చెప్పడం సరైనది కాదన్నారు. సభను సజావుగా నడిపించాల్సిన బాధ్యత అధికారపక్షంపై ఉందని, ప్రజా సమస్యలను ప్రశ్నించడంతో పాటు సభా నియమాలను పాటించాల్సిన బాధ్యత ప్రతిపక్షంపై ఉందని తెలిపారు. ప్రతిపక్ష నిరసన ప్రజాస్వామ్యంలో భాగమేనని, అయితే ఆ నిరసన ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉండాలని అన్నారు. వ్యక్తిగత దూషణలు, సభా కార్యక్రమాలకు ఆటంకం, ఘర్షణలకు దారితీసే పరిస్థితులు ఏర్పడకూడదన్నారు. అదే విధంగా మెజారిటీ ఉందనే కారణంతో అధికారపక్షం ప్రతిపక్షం మాట్లాడే అవకాశాన్ని అడ్డుకోవడం కూడా



సరికాదన్నారు. సభాపతి పదవి పార్టీ రాజకీయాలకు అతీతమైన రాజ్యాంగబద్ధమైన పదవని గడ్డం శరత్ పేర్కొన్నారు. సభాపతి నిర్ణయాలను ప్రశ్నించేందుకు సభా నియమాల ప్రకారం మార్గాలు ఉన్నప్పటికీ వ్యక్తిగతంగా అవమానించడం, బెదిరించడం ఏ పార్టీ చేసినా సమర్థనీయం కాదన్నారు. సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌పై జరిగిన అనుచిత ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. **ప్రజలు ప్రశ్నించాలి.. ప్రజా ప్రతినిధులను నిలదీయాలి** ప్రస్తుత పరిస్థితిపై అధికార, ప్రతిపక్షాలు ఆత్మపరిశీలన చేసుకోవాలని గడ్డం శరత్ సూచించారు. ప్రజలు తమ ప్రతినిధులను శాసనసభకు పంపింది కొట్లాడుకోవడానికి కాదని, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపించడానికేనని అన్నారు. సభ గౌరవాన్ని కాపాడితేనే ప్రజాస్వామ్య గౌరవం నిలుస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా ప్రజల సమస్యలు, ఉద్యోగుల సమస్యలు, కూలీ రైతుల సమస్యలు, కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోవడం, తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేరకపోవడం ప్రభుత్వ, ప్రజాప్రతినిధుల వైఫల్యానికి నిదర్శనమని ఆయన అన్నారు.ప్రజల ఓట్లతో ఎన్నికై ప్రజల సమస్యలను పక్కనబెట్టి స్వార్థపూరిత విధానాలకు పాల్పడుతున్న ప్రజాప్రతినిధులను ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ స్వరాష్ట్ర మలిదశ పోరాట రూపకర్త, సీపీయూఎస్ఐ పార్టీ నిర్మాత కామ్రేడ్ మారోజు వీరన్న ఆశయాల ప్రకారం "మాతండాలో మారాజ్యం.. మావాడలో మారాజ్యం.. మాగూడెంలో మారాజ్యం" అనే ప్రజా పాలన ద్వారానే తెలంగాణ ప్రజలకు తగిన న్యాయం జరుగుతుందని గడ్డం శరత్ అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 13 సంవత్సరాలు కావస్తున్నా ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు, ఉద్యమకారులకు, విద్యార్థి ఉద్యమకారులకు, రచయితలకు, కవులకు, కళాకారులకు సరైన గుర్తింపు, గౌరవం లభించకపోవడం ఆందోళనకరమన్నారు. తాము అధికారంలో లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. మారోజు వీరన్న ఆశయ సాధనలో భాగంగా రానున్న ఎన్నికల్లో అవినీతికి తావులేని, ప్రజలచేత ప్రజలు ఎన్నుకునే నిజాయితీగల ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలని గడ్డం శరత్ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం ఇకనైనా పరిష్కరించకపోతే ప్రత్యేక పోరాటాల ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకువచ్చి ఎండగడతామని ఆయన స్పష్టం చేశారు.

---

## మిలాద్ సందేశం.. రక్తదానంతో మానవతా సేవ

**100 మందికిపైగా స్వచ్ఛంద రక్తదానం.. థలసేమియా, క్యాన్సర్ బాధితులకు అండగా నిలిచిన దాతలు**

**అంజుమన్-ఎ-హైదర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఐదేళ్లుగా సేవా కార్యక్రమం**

**హనుమకొండ, సెప్టెంబరు 11 (పిసిడబ్ల్యూ న్యూస్)** :మతాలకు అతీతంగా మానవత్వమే అత్యున్నత విలువ అని చాటుతూ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా హనుమకొండలో నిర్వహించిన రక్తదాన శిబిరం స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ప్రవక్త మహ్మద్ జన్మదినాన్ని పురస్కరించుకుని 1501వ జష్నే విలాదత్ సందర్భంగా దర్గా హజ్రత్ అబ్దుల్ నబీషా సాహెబ్ ఖిబ్లా వద్ద అంజుమన్-ఎ-హైదర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి యువత, భక్తులు, సేవాభావం కలిగిన రక్తదాతలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా 100 మందికిపైగా స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచారు.దర్గా అబ్దుల్ నబీషా పీఠాధిపతి ఉమర్ అలీషా ఖాద్రీ నేతృత్వంలో గత ఐదేళ్లుగా మిలాద్ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం ద్వారా రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో



పాటు అత్యవసర సమయాల్లో రక్తం అందక ఇబ్బందులు పడుతున్న బాధితులకు సహాయం అందించాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుందని, ముఖ్యంగా నిరుపేద థలసేమియా, క్యాన్సర్ బాధితులకు రక్తం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవాలు, వివిధ అనారోగ్య పరిస్థితుల్లో రక్తం అత్యవసరంగా అవసరమవుతుందని, అలాంటి సందర్భాల్లో స్వచ్ఛంద రక్తదాతలు ముందుకు రావడం విలువైన మానవతా సేవగా అభివర్ణించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి సోదరుడు అన్వర్ అలీషా ఖాద్రీ స్వయంగా రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. పెద్ద సంఖ్యలో యువత, భక్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం పట్ల నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. శిబిరంలో సేకరించిన రక్తాన్ని రెడ్‌క్రాస్ సొసైటీ సిబ్బంది స్వీకరించారు.రక్తాన్ని




కృత్రిమంగా తయారు చేయడం సాధ్యం కాదని, అవసరమైన సమయంలో అందుబాటులో ఉండేలా ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఒక వ్యక్తి చేసే రక్తదానం ద్వారా ముగ్గురి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. 'మన రక్తం.. మరొకరి ఊపిరి' అనే స్ఫూర్తితో మరింత మంది రక్తదానానికి ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో అన్వర్ అలీషా ఖాద్రీ, ఇమామ్ ఖాన్‌తో పాటు అంజుమన్-ఎ-హైదర్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు, ముస్లిం యువత, భక్తులు, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

---

## బీసీల హక్కుల పరిరక్షణకు తక్షణ కార్యాచరణ చేపట్టాలి: గుజ్జ సత్యం

- **స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ల అమలుకై డిమాండ్**
- **బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్‌కు వినతిపత్రం అందజేత**



**హైదరాబాద్, సెప్టెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే సమగ్ర కార్యాచరణ చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. ఈ మేరకు బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్, కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్, రంగు బాలలక్ష్మిలను కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు. అనంతరం బీసీల ప్రధాన సమస్యలపై వారితో సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా గుజ్జ సత్యం మాట్లాడుతూ.. 42 శాతం రిజర్వేషన్ల అమలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. బీసీల సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులపై శాస్త్రీయ గణాంకాలు సేకరించేందుకు సమగ్ర కులగణన చేపట్టాలని, తద్వారా పటిష్ఠమైన సంక్షేమ విధానాలకు రూపకల్పన చేయాలని సూచించారు.**విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించాలి** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. బీసీ విద్యార్థుల కోసం హాస్టళ్లలో మెరుగైన వసతులు కల్పించాలని, ఉన్నత విద్య, పోటీ పరీక్షల ఉచిత శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.**కార్పొరేషన్లకు నిధుల కేటాయింపు అవసరం** బీసీ కార్పొరేషన్లకు తగినంత బడ్జెట్ కేటాయించి, స్వయం ఉపాధి రుణాలు, సబ్సిడీ పథకాలను పునరుద్ధరించాలని కోరారు. బీసీ యువతను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించేందుకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని సూచించారు. అలాగే నాయిబ్రాహ్మణ, రజక, వడ్డెర, కుమ్మరి, కమ్మరి, మేదర, గౌడ, చేనేత తదితర సంప్రదాయ వృత్తులపై ఆధారపడిన వారికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీలు ప్రకటించాలన్నారు. అత్యంత వెనుకబడిన వర్గాల (ఎంబీసీ) అభ్యున్నతికి ప్రత్యేక పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.జనాభా ప్రాతిపదికన బీసీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో న్యాయమైన ప్రాతినిధ్యం దక్కేంతవరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు జీవీఆర్, గడ్డం నరేష్, ఇందారపు సాయి కుమార్, అజయ్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

---

## ఎస్సీ వర్గీకరణ రోస్టర్‌పై కోదండరాం స్పందన అభినందనీయం

- **మాల, మాల ఉపకులాలకు విద్య, ఉద్యోగ, ఉపాధిలో సమాన అవకాశాలు కల్పించాలి**
- **ఎమ్మెల్సీ కోదండరాం చిత్రపటానికి పాలాభిషేకం**

**హనుమకొండ, సెప్టెంబరు 11 (పిసిడబ్ల్యూ న్యూస్)** ఎస్సీ వర్గీకరణలో అమలు చేస్తున్న రోస్టర్ విధానం వల్ల మాల, మాల ఉపకులాలకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో అన్యాయం జరిగే పరిస్థితులు నెలకొన్నాయని, ఈ అంశాన్ని శాసనమండలిలో ప్రస్తావించిన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం చొరవ అభినందనీయమని జాతీయ మాల మహానాడు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, దళిత రత్న అవార్డు గ్రహీత పనికల శ్రీనివాస్ అన్నారు. మాల, మాల ఉపకులాల సమస్యపై చట్టసభలో గళమెత్తినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ శుక్రవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కోదండరాం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.జాతీయ మాల మహానాడు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పనికల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియలో రోస్టర్ విధానం అమలు కారణంగా మాల, మాల ఉపకులాలకు లభించాల్సిన విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ




అంశాన్ని శాసనమండలిలో ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన ప్రొఫెసర్ కోదండరాం వైఖరిని స్వాగతిస్తున్నామని తెలిపారు.సామాజిక న్యాయం, సమాన అవకాశాల పరిరక్షణ కోసం ప్రజల సమస్యలను చట్టసభల్లో ప్రస్తావించడం ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధుల కీలక బాధ్యత అని పేర్కొన్నారు. మాల, మాల ఉపకులాలకు జరుగుతున్న అన్యాయంపై స్పందించి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన కోదండరాంకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పనికల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ అమలులో రోస్టర్ విధానం కారణంగా మాల, మాల ఉపకులాలకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో లభించాల్సిన అవకాశాలకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సామాజికంగా, మాలలకు జరుగుతున్న అన్యాయంపై ఒకరిద్దరు నాయకులు స్పందించడం మాత్రమే కాకుండా రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉప ముఖ్యమంత్రి సహా ప్రజా ప్రతినిధులందరూ స్పందించాలని కోరారు. మాల, మాల ఉపకులాలకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. చట్టసభల్లో ఈ అంశాన్ని ప్రస్తావించి, సమస్య పరిష్కారానికి ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొల్లం రామ్‌కుమార్, రాష్ట్ర నాయకుడు సంపత్ రఘు, అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కడారి కుమార్, దండ్రే సమ్మయ్య, సదువాల సారంగపాణి, దార నరసయ్య, కొరివి అనిల్, పుచ్చ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

---

## ఘనంగా శివసేన గ్రేటర్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు 'గణేష్ గౌటె' జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేంద్రప్రసాద్, యాదగిరి, కృష్ణ, భరత్, హజార్, సంతోష్, రాము తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన ఎల్లప్పుడూ ముందుండాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల శ్రేణులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ ద్వారా లక్ష్మణ్‌కు రూ.19,000 ఆర్థిక సహాయం




**ఉప్పల్ సెప్టెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** వెంకట సాయి నగర్ కాలనీకి చెందిన లక్ష్మణ్ కి శస్త్రచికిత్స అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.19,000 ఆర్థిక సహాయం మంజూరైంది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ, సహకారంతో ఈ ఆర్థిక సహాయం అందింది. మంజూరైన సీఎం ఆర్ ఎఫ్ చెక్కును కాలనీ అధ్యక్షుడు విజయేందర్ రెడ్డి , కాలనీ సభ్యులు మరియు టీమ్ సభ్యులు కలిసి లక్ష్మణ్ కు అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, అవసరమైన సమయంలో వారికి అండగా నిలుస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి సేవలు అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్స సమయంలో సీఎంఆర్ఎఫ్ వంటి ప్రభుత్వ సహాయాన్ని అందించేందుకు ఎమ్మెల్యే చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. క్ష్మణ్ కుటుంబానికి ఆర్థికంగా కొంత ఊరట కలిగించేలా సీఎం ఆర్ ఎఫ్ సహాయం అందేందుకు సహకరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కి కాలనీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రవికుమార్,గోపాల్, సంజీవ, శంకర్ ,ఆర్. గోవింద్, అశోక్, శ్రీనివాస్ గౌడ్, భూపతి నరసింహ, రామకృష్ణ, సి.శేఖర్ , స్వామి , నరేష్, బి .చలపతి రావు, వేణుగోపాల్ ఐలేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

**- వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన మేయర్ కొలగాని శ్రీనివాస్**





**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసి, తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక, వీరనారి చాకలి ఐలమ్మ అని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కరీంనగర్‌లోని ఆమె విగ్రహానికి మేయర్ కొలగాని శ్రీనివాస్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. సామాజిక అసమానతలు, దోపిడీ, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదని అన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చూపిన ధైర్యం, తెగువ, ఆత్మవిశ్వాసం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ కేవలం ఒక వ్యక్తి కాదు.. అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక అని మేయర్ అన్నారు. ఆమె ఆశయాలు, పోరాట స్ఫూర్తిని నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, గౌరవం కల్పించడమే నిజమైన నివాళి అని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ పాత్ర ఎంతో కీలకమైనదని, ఆమె ధైర్యసాహసాలు, త్యాగాలు తెలంగాణ ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని మేయర్ కొలగాని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, ఎన్నం ప్రకాష్, గాజ శివరాం, దేవసాని సత్యనారాయణ, మునిగంటి కుమార్, పొన్నాల రాము, ఉప్పరపల్లి శ్రీను, గుండారపు సంపత్, అవునూరి భరత్, వెంకట సాయి, న్యాత ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పట్టా అందుకున్న ప్రవళిక..








**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ లక్ష్మీ నగర్ కు చెందిన ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ ముత్యం వార్, ప్రవళిక, హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టర్ పట్టాను అందుకున్నారు, యూనివర్సిటీ నిర్వహించిన.. 85.వ..స్నాతకోత్సవంలో. ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ విభాగంలో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ఆధ్వర్యంలో.. యూనివర్సిటీ వైస్ ఛాన్సర్, కుమార్ మొగిలి కరణ్, భారత్ బయోటెక్ వ్యవస్థాపకులు ఎం, కృష్ణ ఎల్లా .చేతుల మీదుగా.. ఆమె డాక్టరేట్ అందుకున్నారు, ఓయూ ఆర్ట్స్ కాలేజీ హిందీ విభాగం నుంచి... ఓం ప్రకాష్ వాల్మీకి ఔర్ బాబురావు బాగ్ లోకి కహానియా మే.. అభి వ్యక్త. దళిత్ చేతనాక్ తులానాత్మక అధ్యాయన్.... అనే అంశంపై ప్రొఫెసర్, చంద్రముఖర్జీ పర్యవేక్షణలో 2025.వ సంవత్సరంలో తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. టీజీపీఎస్ ద్వారా గత సంవత్సరంలో జూనియర్ లెక్చరర్గా ఉద్యోగం సాధించి ప్రస్తుతం మానకొండూరు.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆమె విధులు నిర్వహిస్తున్నారు. డాక్టరేట్ అందుకున్న ప్రవళికను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లెక్చరర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, లింగా నాయక్, జిల్లా అధ్యక్షులు శా మారావు, మానకొండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వరరావు అధ్యాపకులు, అశ్విత, సునీత, టీఎస్ యుటిఎఫ్ నాయకులు.. వీ .శాంతి కుమారి. కుటుంబ సభ్యులు. వరముని, అభిలాష్, శ్రీనివాస్, శాన్విక, యశశ్విక, సతీష్ సంతోష్ తదితరులు అభినందనలు తెలిపారు.

# దాతలారా మా కూతురు ప్రాణాలు కాపాడండి

**- తొర్రూర్‌లో ఆటో నడుపుకొని జీవనం సాగిస్తున్న పాము సత్యనారాయణ తన కూతురు ప్రాణాలు కాపాడాలని వేడుకుంటున్నారు**

**- మీకు తోచిన ఆర్థిక సహాయం చేయండి చిన్నపిల్లలను చూసి మా కూతురు ప్రాణాలు కాపాడండి.**

**- ఇది ఫేక్ న్యూస్ కాదు. అన్ని వివరాలు మీకు తెలియపరుస్తాం.**



హృదయ శస్త్రచికిత్సకు ఆర్థిక సహాయం కోరుతూ వినతిపత్రం:

నా కుటుంబ వివరాలు:
నా పేరు గౌతమి, భర్త పేరు ప్రభాకర్, తిరుమలాయపల్లి గ్రామం, రాయపర్తి మండలం, వరంగల్ జిల్లా. తండ్రి పేరు:
పాము సత్యనారాయణ, C/O నంచారిమడూర్.


- నా కుమార్తె చిన్నప్పటి నుండి గుండె సంబంధిత సమస్య ఉంది. ఆమెకు ఆర్తో వయసులో, అంటే 2001లో గుండె శస్త్రచికిత్స జరిగింది. ప్రస్తుతం ఆమెకు 7 సంవత్సరాలు 3 ఏళ్ల వయస్సు ఉన్న ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.
- గత 6 నెలలుగా మళ్లీ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతోంది, వైద్యులను సంప్రదించగా, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, మళ్లీ గుండెకు శస్త్రచికిత్స చేయించుకోవాలని వైద్యులు సూచించారు.
- ప్రస్తుతం నేను Nizam's Institute of Medical Sciences (NIMS), హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాను. ఈ చికిత్సకు ₹20,00,000 (ఇరవై లక్షల రూపాయలు) వరకు ఖర్చు అవుతుంది. మా కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండటంతో ఇంత పెద్ద మొత్తాన్ని సమకూర్చడం మాకు చాలా కష్టంగా ఉంది.
- కావున దయచేసి ఈ చికిత్సకు మీకు సాధ్యమైనంత ఆర్థిక సహాయం అందించి, నా కుమార్తె ప్రాణాలను కాపాడేందుకు సహకరించవలసిందిగా కోరుకుంటున్నాను.
- కింద ఇచ్చిన నంబర్ కి సంప్రదించి లేదా QR కోడ్ / బ్యాంక్ ఖాతా ద్వారా మీకు వీలైనంత సహాయం చేయగలరు.

Gouthami with her daughters (7 years & 3 years)

NIZAM'S INSTITUTE OF MEDICAL SCIENCES
ESTIMATION CERTIFICATE

UPI ID: 9618672042-3@ybl
Mobile No: 9618672042 (Phone pay, G-pay)
Name: Gajavelli Gouthami
Account Number: 8096760904
IFSC Code: IDIB0006120
Bank Name: Indian Bank

మీ చిన్న సహాయం కూడా మాకు ఎంతో విలువైనది.
మీ సహాయానికి హృదయపూర్వక ధన్యవాదాలు.



**తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** హృదయ శస్త్ర చికిత్సకు ఆర్థిక సహాయం కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించుకుంటున్న తోరూర్ మండలానికి చెందిన నాంచారి మడూరు గ్రామస్తులు పాము సత్యనారాయణ ఆటో డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తున్నారు. తన కూతురు జన్మించినప్పుడే ఆమె గుండెకు హోల్ పడిందని వైద్యులు తెలిపారు అని అన్నారు. ఆమెను బతికించుకునేందుకు శాస్త్ర చికిత్స అవసరము కాగా ఆ సమయంలో తన ఆస్తిని అమ్ముకొని కూతురికి ఆపరేషన్ చేయించారని అన్నారు. కూతురు గౌతమి కళ్ళ ముందు తిరుగుతున్న మనసులో బాధను ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితుల్లో కాలం వెళ్లదీస్తూ ఉన్నత చదువు చదివించి వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం, తిరుమలయపాలెం గ్రామానికి చెందిన ప్రభాకర్ తో వివాహం జరిపించడం జరిగిందన్నారు. వారి సంసారం సాఫీగా జరుగుతుందని అనుకున్నాం కానీ రెండవ కూతురు జన్మించిన అనంతరం ఆమె ఆరోగ్యం క్షీణించి మరోసారి గుండె జబ్బుకు బాధపడాల్సి వస్తుందని ఎవరు ఊహించలేదు. ప్రస్తుతం తన కూతురు గౌతమి కి ఇద్దరు అమ్మాయిలు కాగా బ్రతుకు బండిని లాగడం కష్టంగా మారిందని అన్నారు. గౌతమికి రెండవ కూతురు జన్మించిన అనంతరం తన కూతురు గౌతమికి ఊపిరితిత్తుల నుండి గుండెకు వెళ్లే పైపులైను మూసుకుపోయిందని వైద్యులు తెలిపారని అన్నారు. హైదరాబాదులోని ప్రముఖ 5 ఆసుపత్రులు తిరిగిన తన కష్టం ఫలించకపోవడంతో చివరికి హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగిందని అక్కడ వైద్యులు పరీక్ష చేసి 25 లక్షల ఖర్చు వస్తుందని తెలిపారు అని అన్నారు. ఒక ప్రముఖ దాత ద్వారా 10 లక్షలు సమకూర్చాయని మరో 14 లక్షలు అయితే తన కూతురికి మరోసారి గుండె ఆపరేషన్ చేస్తే బతికే అవకాశాలు ఉన్నాయని వైద్యులు తెలిపినట్లుగా తన మనసులోని బాధను వెళ్ళబుచ్చారు. ఈనెల 18వ తేదీ ఆపరేషన్ చేయించే తేదీని నిర్ణయించాలని అన్నారు. దాతలారా నా కూతురు గౌతమికి ఉన్న ఇద్దరు చిన్న పిల్లల ముఖం చూసి మీకు తోచిన సహాయాన్ని పెద్ద మనసు చేసుకొని మీకు తోచిన సహాయాన్ని అందించాలని కోరుతున్నాను. మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కూడా అందించేందుకు పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నీ వేడుకుంటామని అన్నారు. మిగతా పూర్తి వివరాలు ఒక ప్రకటన ద్వారా మీకు అందజేస్తున్నాం. మీకు తోచిన సహాయాన్ని క్యూఆర్ కోడ్ ద్వారా, బ్యాంకు ఖాతా ద్వారా లేదా ఫోన్పే ద్వారా అయినా ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరుతున్నాం. ఫోన్ పే లేదా జి, పే నెంబర్ 9618672042. లేదా పేరు. గజవెల్లి గౌతమి, ఇండియన్ బ్యాంక్ .ఖాతా నెంబర్ 8096760904.ఐఎఫ్ఎస్సి కోడ్. ఐడి ఐబి 0006120. మీ వీలు ప్రకారంగా పైన ఇచ్చిన సమాచారం కు దేనికైనా ఆర్థిక సహాయం చేసి నా కూతురు ప్రాణాలు నిలబెట్టండి.

# సెప్టెంబర్ 17తెలంగాణ విమోచన దినోత్సవంను అధికారికంగా నిర్వహించాలి

**విమోచన దినోత్సవం నిర్వహణపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు.**

**కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం పేరిట రాజకీయాలు చేస్తుంది**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి**




**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజలకు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కల్పించేందుకు సాగిన చారిత్రక పోరాటం, తెలంగాణకు అసలైన స్వాతంత్రం లభించిన సెప్టెంబర్ 17 ను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించే పరిస్థితుల్లో లేదని, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాల్సిన కాంగ్రెస్ సర్కార్, ప్రజా పాలన దినోత్సవం పేరిట రాజకీయాలు చేయడం మానుకొని, అధికారికంగా విమోచన దినోత్సవం నిర్వహించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మాన కొండూరు మండల కేంద్రంలో జరిగిన నియోజకవర్గస్థాయి మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి పై వ్యాఖ్యలు చేశారు. భారతదేశ సమైక్యత కోసం ఉక్కు సంకల్పంతో కృషి చేసిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో చేపట్టిన చర్యల ఫలితంగా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని గుర్తు చేశారు. తెలంగాణ విముక్తి కోసం రజాకార్ల దౌర్జన్యాలకు ఎదురొడ్డి, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన వేలాది మంది వీరుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. స్వామి రామానంద తీర్థ, బూర్గుల రామకృష్ణారావు తదితరుల నాయకత్వంలో పోరాడిన కార్యకర్తలు, గ్రామీణ ప్రాంతాల్లో నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన సామాన్య ప్రజలు తెలంగాణ విమోచన చరిత్రలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. మహనీయుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, సెప్టెంబర్ 17ను 'ప్రజా పాలన దినోత్సవం' కాకుండా అధికారికంగా 'తెలంగాణ విమోచన దినోత్సవం'గా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన చరిత్రను మరుగునపరిచే ప్రయత్నాలను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని, ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, మానకొండూరు మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, సెన్సార్ ఫిలిం బోర్డ్ మెంబర్ రాపాక ప్రవీణ్, జిల్లా నాయకులు అప్పని తిరుపతి, బొగ్గుల రమేష్, బూట్ల శ్రీనివాస్, దూలం కిరణ్ గౌడ్, మియాపురం లక్ష్మణచారి, కత్తి ప్రభాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి భాషబోయిన ప్రదీప్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు మీసా రమణయ్య, తిమ్మాపూర్ బీజేవైఎం మండల అధ్యక్షులు అరుణ్, బీజేవైఎం నాయకులు మర్రి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మేయర్ కొలగాని శ్రీనివాస్

**- అపోలో రీచ్ హాస్పిటల్ సహకారంతో 48వ డివిజన్‌లో ఉచిత వైద్య శిబిరం**



**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగర ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. నగరంలోని 48వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ కర్రె పద్మ అనిల్ ఆధ్వర్యంలో, అపోలో రీచ్ హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. ప్రజలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నగరంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు ఆరోగ్య పరిరక్షణకు కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని మేయర్ తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ ఆసుపత్రులు, వైద్యులు ముందుకు వచ్చి మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు ప్రజలకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు మరియు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గాజ రమా శివరాం, ఎన్నం లక్ష్మీ ప్రకాష్, నాయకులు ఉప్పరపల్లి శ్రీనివాస్, పర్వతం మల్లేశం, అపోలో రీచ్ హాస్పిటల్ సిబ్బంది, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓను విధుల నుంచి తొలగించాలి

**ఏకపక్ష నిర్ణయాలతో విద్యాశాఖను**
**గందరగోళంలోకి నెట్టొద్దు**
**వర్క్ అడ్జస్ట్‌మెంట్లపై సమగ్ర విచారణ చేపట్టాలి**
**టీఎస్‌యూటీఎఫ్ నాయకుల డిమాండ్..**
**ఎంఈఓ కార్యాలయం ఎదుట నిరసన**




**కల్లూరు, సెప్టెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండలంలో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వర్క్ అడ్జస్ట్‌మెంట్లను వెంటనే నిలిపివేసి, ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్న మండల విద్యాశాఖ అధికారి పొదిలి పద్మను విధుల నుంచి తొలగించాలని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కల్లూరు మండల వనరుల కేంద్రం (ఎంఆర్‌సీ) వద్ద టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో టెంట్ వేసి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. మండలంలో చేపట్టిన వర్క్ అడ్జస్ట్‌మెంట్ల విషయంలో నిబంధనలు, విద్యార్థుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. ఉపాధ్యాయుల సర్దుబాటులో విద్యార్థుల సంఖ్య, పాఠశాలల అవసరాలు, ఉపాధ్యాయుల అందుబాటు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించాల్సి ఉన్నప్పటికీ.. అందుకు భిన్నంగా వ్యవహరించారని విమర్శించారు. వర్క్ అడ్జస్ట్‌మెంట్‌పై జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు పంపి, ప్రస్తుతం జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. మొత్తం వ్యవహారంపై ప్రత్యేక ఎంక్వైరీ కమిటీని ఏర్పాటు చేసి వాస్తవాలను నిగ్గుతేల్చాలని కోరారు.చర్చల పేరుతో పిలిచి సంభాషణను రికార్డు చేయడం సరికాదని విజయ్‌కుమార్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సౌకర్యం కోసం కాకుండా విద్యార్థుల ప్రయోజనాలే కేంద్రంగా వర్క్ అడ్జస్ట్‌మెంట్ ఉండాలని స్పష్టం చేశారు. మండలంలోని పాఠశాలల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు.. ఎంతమంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు అనే అంశాలపై సరైన అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకోవడం వల్ల విద్యా వ్యవస్థకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. **ఎంఆర్‌సీ నిర్వహణపైనా ఆరోపణలు**కల్లూరు ఎంఆర్‌సీ కార్యాలయంలో విధులు సక్రమంగా నిర్వహించడం లేదని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు ఆరోపించారు. పాఠశాలల పని వేళల్లో కార్యాలయానికి తాళాలు వేసి వెళ్లిపోతున్నారని విమర్శించారు. ఎంఆర్‌సీని పర్యవేక్షిస్తూ అక్కడి నుంచే విద్యాశాఖకు సంబంధించిన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. సమస్యలపై చర్చలు కూడా ఎంఆర్‌సీ కార్యాలయం వద్దే నిర్వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్‌కు అందజేశారు. ఎంఈఓపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, విచారణ పూర్తయ్యే వరకు ప్రస్తుత వర్క్ అడ్జస్ట్‌మెంట్ ఉత్తర్వులను నిలిపివేయాలని కోరారు.విద్యాశాఖలో ఏకపక్ష నిర్ణయాలకు స్వస్తి పలికి, ఉపాధ్యాయులు, అధికారుల సమన్వయంతో విద్యార్థుల ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని నాయకులు సూచించారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు నిరసన కొనసాగిస్తామని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ కార్యదర్శి విజయ్ కుమార్, మండల అధ్యక్షులు కాపు ఆదినారాయణ స్వామి, ప్రధాన కార్యదర్శి అప్పారావు, కోశాధికారి కృష్ణ నాయక్, సీనియర్ ఉపాధ్యక్షులు అమర్నాథ్, చావా శ్రీను, సుధీర్, కృష్ణ నాయక్, సోమ్లా, వెంకటేశ్వర్లు, అమర్నాథ్, పలువురు ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడలకూ సమాన ప్రాధాన్యత ఇవ్వాలి: మేయర్ కొలగాని శ్రీనివాస్






**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి, తమ ప్రతిభను రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చాటుకోవాలని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కరీంనగర్ అర్బన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఫిట్ ఇండియా', 'ఖేలో ఇండియా' కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారికి మెరుగైన అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని మేయర్ పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.క్రీడలు కేవలం శారీరక వ్యాయామానికే పరిమితం కావని, వాటి ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, పట్టుదల, జట్టుగా పనిచేసే మనస్తత్వం పెంపొందుతాయని అన్నారు. గెలుపోటములు ఆటలో సహజమని, అయితే ఓటమిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతూ లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు."చదువుకు ఎంత ప్రాధాన్యత ఇస్తామో, క్రీడలకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి. చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవచ్చు" అని మేయర్ అన్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారు తమ లక్ష్యాలను సాధించేలా పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, పీఈటీలు ప్రోత్సహించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రతిభావంతులైన క్రీడాకారులకు సరైన వేదికలు కల్పిస్తే వారు ఉన్నత స్థాయిలో రాణించగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈవో చైతన్య జైని ,కోటా గ్రూప్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ అంజిరెడ్డి,కార్పొరేటర్ గాజా శివరాం ,జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి బన్సీలాల్, అర్బన్ సెక్రటరీ శంకరయ్య, నేషనల్ వాలీబాల్ ప్లేయర్ శ్రీనివాస్ , ఉపాధ్యాయులు, పీఈటీలు, క్రీడాకారులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల ఐక్యతాభివృద్ధికి చారిత్రాత్మక అడుగు

**- భవిష్యత్ తరాల సంక్షేమానికి బలమైన వేదికగా మహాసభ భవన సముదాయం**
**చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి**
**- ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతాచంద్రరావు**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆర్యవైశ్యుల ఐక్యత, ఆత్మీయత, సంక్షేమం, అభ్యున్నతికి చిరస్థాయిగా నిలిచే చారిత్రాత్మక నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతాచంద్రరావు పిలుపునిచ్చారు.ఈ నెల 13వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల విస్తీర్ణంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ భవన సముదాయాల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించనున్నారు. రాష్ట్ర మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో శ్రీనివాస కళ్యాణం నిర్వహించడంతో పాటు ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం జరగనుంది. ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని సీతాచంద్రరావు తెలిపారు.ఆర్యవైశ్యుల ఐక్యతకు ప్రతీకగా నిలవనున్న ఈ భవన సముదాయం కేవలం ఒక నిర్మాణం కాదని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఆత్మీయ కేంద్రంగా రూపుదిద్దుకోనుందని ఆయన పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి కుటుంబానికి అండగా నిలిచే సంక్షేమ కార్యక్రమాలు, యువతకు మార్గనిర్దేశం, మహిళల సాధికారత, విద్యార్థుల ప్రోత్సాహం, సేవా కార్యక్రమాలు, సామాజిక అభివృద్ధి వంటి అనేక రంగాల్లో మహాసభ మరింత విస్తృతంగా సేవలందించేందుకు ఈ భవన సముదాయం ఉపయోగపడుతుందని అన్నారు. ఒక తరం నిర్మించే వేదిక.. ఎన్నో తరాలకు ఉపయోగపడే ఆస్తిగా ఈ భవన సముదాయం నిలవాలని ఆకాంక్షించారు. ఆర్యవైశ్య సమాజంలో పరస్పర సహకారం, సేవాభావం, ఆత్మీయత మరింత బలపడటంతో పాటు, అవసరంలో ఉన్న వారికి చేయూతనిచ్చే కార్యక్రమాలకు ఇది కేంద్ర బిందువుగా మారుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్య బంధుమిత్రులందరూ ఈ చారిత్రాత్మక ఘట్టంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఖమ్మం జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, ఆర్యవైశ్యుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, మండల కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, యువజన సంఘం, మహిళా సంఘం, సేవాదళ్, రాజకీయ విభాగం, విద్యా కమిటీల సభ్యులు, జిల్లా కౌన్సిల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మాజీ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రధాన కార్యదర్శులు, మాజీ కోశాధికారులు తదితరులు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పసుమర్తి సీతాచంద్రరావు విజ్ఞప్తి చేశారు.

# బలమే జీవనము.. బలహీనతే మరణం: మేయర్ కొలగాని శ్రీనివాస్




**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** యువతలో మానవతా విలువలు, క్రమశిక్షణ, సేవా భావం పెంపొందాలని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద 133వ చికాగో ఉపన్యాస వార్షికోత్సవం సందర్భంగా నేషనల్ యూత్ ప్రాజెక్ట్ (ఛీూ), నీఫా, తెలంగాణ గాంధీ స్మారక నిధి ఆధ్వర్యంలో రూపొందించిన బ్రోచర్‌ను శుక్రవారం మేయర్ కార్యాలయంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. "బలమే జీవనము.. బలహీనతే మరణం" అనే స్వామి వివేకానంద సందేశం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. యువతలో సన్నగిల్లుతున్న మానవతా విలువలు, గౌరవ మర్యాదలు, క్రమశిక్షణ, సేవా భావాన్ని తిరిగి పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.యువత చెడు మార్గాలకు దూరంగా ఉంటూ సానుకూల ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. ఎప్పుడైతే చెడు మార్గాలను అవలంబిస్తామో, అప్పుడే మన భవిష్యత్తు నాశనం అవుతుందని పేర్కొన్నారు. ప్రతి యువకుడు మంచి వ్యక్తిత్వాన్ని, ఉన్నతమైన క్యారెక్టర్‌ను నిర్మించుకొని, సమాజంలో విలువలతో కూడిన ఉన్నత జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు.స్వామి వివేకానంద చూపిన మార్గంలో యువత నడుస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని మేయర్ ఆకాంక్షించారు. యువతలో దేశభక్తి, సేవా దృక్పథం, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ యూత్ ప్రాజెక్ట్ రాష్ట్ర అధ్యక్షులు యాదవరాజు, 3వ డివిజన్ కార్పొరేటర్ సాధినేని లావణ్య మునీందర్, యువ నాయకులుగ గాండ్ల. నరేష్, వడ్డేపల్లి రాజు, కొలగాని అభినయ్ తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

# మహిళ అధికారిపై దౌర్జన్యమా..

**ఎంఈఓను భయభ్రాంతులకు గురిచేసి భయపెట్టారా..**
**మహిళా అధికారినని చూడకుండా సెల్‌ఫోన్ లాక్కున్నారని ఆవేదన**
**విద్యా సమయాన్ని దుర్వినియోగం చేశారని మండిపాటు**
**వర్క్ అడ్జస్ట్‌మెంట్‌పై వివాదం.. యూటీఎఫ్ నాయకుల తీరుపై ఎంఈఓ ఫైర్**
**ఆత్మ రక్షణ కోసం ఫోన్....రికార్డింగ్**



**కల్లూరు, సెప్టెంబరు 11 (పీసీడబ్ల్యూ న్యూస్) :** వర్క్ అడ్జస్ట్‌మెంట్ విషయంలో తనపై యూటీఎఫ్ నాయకులు దౌర్జన్యంగా వ్యవహరించి, భయభ్రాంతులకు గురిచేశారని కల్లూరు మండల విద్యాశాఖ అధికారి పొదిలి పద్మ ఆరోపించారు. మహిళా అధికారిననే కనీస గౌరవం లేకుండా గట్టిగా మాట్లాడటంతో తీవ్ర ఆవేదనకు గురయ్యానని ఆమె పేర్కొన్నారు. శుక్రవారం కల్లూరు బాలికల హైస్కూల్‌లో విలేకరులతో ఎంఈఓ మాట్లాడుతూ.. వర్క్ అడ్జస్ట్‌మెంట్ ప్రక్రియలో తాను ఎలాంటి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోలేదని స్పష్టం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకే వర్క్ అడ్జస్ట్‌మెంట్ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ అంశంపై తనతో చర్చించేందుకు యూటీఎఫ్ నాయకులు రావాలని కోరారని, నలుగురు మాత్రమే రావాలని చెప్పినప్పటికీ జిల్లా యుటిఎఫ్ కార్యదర్శి విజయ్ కుమార్, మండల అధ్యక్షులు కాపు ఆదినారాయణ స్వామి, ప్రధాన కార్యదర్శి అప్పారావు, కోశాధికారి కృష్ణ నాయక్, సీనియర్ ఉపాధ్యక్షులు అమర్నాథ్ తో పాటు ఉపాధ్యాయ నాయకులు సుమారు 20 మంది వరకు వచ్చి తనతో గట్టిగా మాట్లాడారని ఎంఈఓ తెలిపారు. దీంతో తాను తీవ్ర ఆవేదనకు గురయ్యానని చెప్పారు. మహిళా అధికారిననే చూడకుండా ఇష్టానుసారంగా మాట్లాడటం బాధ కలిగించిందన్నారు.**ఆత్మరక్షణ కోసమే సెల్ ఫోన్ రికార్డింగ్** వర్క్ అడ్జస్ట్‌మెంట్‌పై ఈ నెల 16, 17 తేదీల్లో జిల్లా విద్యాశాఖ అధికారితో మాట్లాడి పూర్తి వివరాలు తెలియజేస్తానని తాను చెప్పినప్పటికీ.. నాయకులు మరింత గట్టిగా మాట్లాడారని పద్మ తెలిపారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో తన ఆత్మరక్షణ కోసం సెల్‌ఫోన్‌లో సంభాషణను రికార్డు చేయడం ప్రారంభించానని చెప్పారు. అయితే తన సెల్‌ఫోన్‌ను లాక్కొని, అందులోని రికార్డింగ్‌ను వారి ఫోన్లకు పంపించుకుని అనంతరం తన ఫోన్‌లోని రికార్డింగ్‌ను డిలీట్ చేశారని ఆమె ఆరోపించారు. ఈ ఘటనతో తాను తీవ్రంగా క్షోభకు గురయ్యానని తెలిపారు. విద్యా సమయం దుర్వినియోగం చేశారని ఆరోపణ పాఠశాలల్లో విద్యార్థులకు బోధన సాగాల్సిన సమయంలో తన వద్దకు వచ్చి వివాదానికి దిగడం ద్వారా విద్యా సమయాన్ని దుర్వినియోగం చేశారని ఎంఈఓ పద్మ విమర్శించారు. తనను భయభ్రాంతులకు గురిచేసి పాఠశాలలో విధులు నిర్వహించకుండా అడ్డుకునేలా వ్యవహరించారని ఆరోపించారు. వర్క్ అడ్జస్ట్‌మెంట్ విషయంలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాల్సి ఉండగా తనపై ఒత్తిడి తీసుకురావడం సమంజసం కాదని ఎంఈఓ పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆటంకం కలగకుండా ఉపాధ్యాయ సంఘాలు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ఆమె కోరారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎంపీ నిధులతో వంకాయగూడెం, అంబాలాపూర్, ఎరడపల్లి గ్రామంలో బోరుబావులు

**• ఏనుగుల అనిల్ కృషితో పాపయ్య పల్లి ఆంజనేయస్వామి ఆలయానికి బోర్ వెల్ ఏర్పాటు....**





**కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ చొరవతో మండలంలోని పలు గ్రామాలలో బోరుబావుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఎంపి నిధులతో మంజూరి అయిన బోరుబావుల నిర్మాణం పనులను శుక్రవారం వంకాయగూడెం, అంబాల్ పూర్, ఎరడపల్లి గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు. అలాగే మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ కృషితో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అందించిన నిధుల సహకారంతో పాపయ్య పల్లి ఆంజనేయస్వామి ఆలయానికి బోర్ వెల్ ఏర్పాటు చేశారు. గ్రామ అవసరాలు, దేవాలయ అవసరాల దృష్ట్యా అడగగానే బోరు బావులు మంజూరి చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు అయా గ్రామాల సర్పంచులు, పాలకవర్గ సభ్యులు, బిజెపి నాయకులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యాలయంలో ఆయా గ్రామాల సర్పంచులు వెన్నెం మల్లేష్, కొయ్యడ రజీత వడ్లకొండ వినోద్ లు, ఉప సర్పంచులు రేణుక, మహేష్, రాజశేఖర్, బిజెపి నాయకులు అలివేలు సమ్మిరెడ్డి, దండు కొమురయ్య, రాసమల్ల శ్రీనివాస్, నరేష్, రాజిరెడ్డి, గుర్రం శ్రీనివాస్ లతో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి ఎస్సారెస్పీ కాలువల్లో నీటిని విడుదల చేయాలి

**కలెక్టర్, పోలీస్ కమిషనర్, ఇరిగేషన్ ఎస్ఈలను వ్యక్తిగతంగా కలిసి వినతిపత్రాలు అందజేసిన మేయర్ కొలగాని శ్రీనివాస్**

**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జన కార్యక్రమాలను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో, సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, నీటిపారుదల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ)లను మేయర్ వ్యక్తిగతంగా కలిసి నిమజ్జన ఏర్పాట్లపై ప్రత్యేకంగా చర్చించారు. అనంతరం ఆయా అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. అలాగే జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు లేఖలు రాసి, గణేష్ నిమజ్జనానికి అనుకూలంగా ఎస్సారెస్పీ కాలువల్లో ముందస్తుగా నీటిని విడుదల చేయాలని మేయర్ విజ్ఞప్తి చేశారు. చింతకుంట, కొత్తపల్లి నిమజ్జన కేంద్రాలకు ముందస్తుగా నీటి విడుదల చేయాలి, కరీంనగర్ నగరంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన గణేష్ విగ్రహాలను ప్రతి సంవత్సరం చింతకుంట, కొత్తపల్లి ప్రాంతాల్లోని ఎస్సారెస్పీ కాలువల్లో నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తోందని మేయర్



తెలిపారు. ఈ ఏడాది కూడా వేలాది మంది భక్తులు నిమజ్జన కార్యక్రమానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున, నిమజ్జన తేదీలను దృష్టిలో ఉంచుకొని కాలువల్లో ముందుగానే సరిపడా నీటిని విడుదల చేసి, అవసరమైన నీటిమట్టాన్ని నిరంతరం కొనసాగించాలని ఇరిగేషన్ ఎస్ఈని కోరారు. కాలువల్లో నీరు లేకపోవడం లేదా నీటిమట్టం తక్కువగా ఉండటం వల్ల నిమజ్జనానికి ఆటంకం కలగడంతో పాటు భక్తులకు ఇబ్బందులు, ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ముందస్తు కార్యాచరణ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.

**అన్ని శాఖల సమన్వయానికి కలెక్టర్ ప్రత్యేక ఆదేశాలు ఇవ్వాలి** నిమజ్జన ఏర్పాట్లలో ఇరిగేషన్, పోలీస్, నగరపాలక సంస్థ, విద్యుత్, వైద్యఆరోగ్య, అగ్నిమాపక శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని మేయర్



పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి, చింతకుంట, కొత్తపల్లి నిమజ్జన కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తయ్యేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. నిమజ్జన ప్రాంతాల్లో ప్రధాన రహదారుల మరమ్మతులు, గుంతల పూడ్చివేత, గ్రావెల్ ఏర్పాటు, నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్లడ్‌లైట్లు, తాగునీటి సౌకర్యం, పారిశుధ్య నిర్వహణ, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు, క్రేన్లు, బారికేడింగ్, గజ ఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు, సమాచార బోర్డులు తదితర సౌకర్యాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని కోరారు.

**పటిష్ఠ పోలీస్ బందోబస్తు.. ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళిక** గణేష్ విగ్రహాల ఊరేగింపు మార్గాలు, ప్రధాన కూడళ్లు, నిమజ్జన కేంద్రాల వద్ద పటిష్ఠమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్‌ను మేయర్ కోరారు. భక్తుల రద్దీ కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందుగానే ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళిక రూపొందించి, అవసరమైన ప్రాంతాల్లో వాహనాల దారి మళ్లింపు చర్యలు చేపట్టాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతతో పాటు భక్తుల రద్దీ, వాహనాల క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. నిమజ్జన కేంద్రాల్లో సీసీ కెమెరాలు, పోలీస్ కంట్రోల్ పాయింట్లు, మహిళా పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ వాలంటీర్లు, అత్యవసర సహాయక బృందాలను అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు.

**భక్తుల భద్రతే ప్రథమ ప్రాధాన్యత** గణేష్ నవరాత్రి ఉత్సవాలు కరీంనగర్ నగర ప్రజల భక్తి, సంస్కృతి, సామూహిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీస్ సిబ్బంది పరస్పరం సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేయర్ విజ్ఞప్తి చేశారు.

---

# ఫిన్లాండ్ విద్యా పర్యటనకు దేవరాజు నాగరాజు ఎంపిక



**రామడుగు సెప్టెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్, రామడుగులో పీజీటీ (ఇంగ్లీష్) ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న దేవరాజు నాగరాజు ఫిన్లాండ్‌లో నిర్వహించనున్న ఎడ్యుకేషనల్ ఎక్స్పోజర్ విసిట్ కు ఎంపిక కావడం పాఠశాలకు, కరీంనగర్ జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. గత 13 సంవత్సరాలుగా ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి విశేష కృషి చేస్తున్న నాగరాజు, ఇంగ్లీష్ సబ్జెక్ట్ కు లిస్టేట్ రిసోర్స్ పర్సన్ (ూ౯ూ)గా కూడా సేవలందిస్తున్నారు. ప్రభుత్వ పాఠ్యపుస్తకాలకు అనుబంధంగా లి10వ తరగతి వర్క్‌బుక్, 10వ తరగతి అభ్యాస దీపిక, ఇంటర్మీడియట్ అభ్యాస కరదీపిక, టీచర్ ట్రైనింగ్ మాడ్యూల్స్ అలాగే ు-ూాు ద్వారా లైవ్ లెసన్స్ వంటి విద్యా కార్యక్రమాల్లో ఆయన కీలకంగా భాగస్వామ్యం వహించారు. విద్యార్థుల్లో ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు పాఠశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసి, వినడం, మాట్లాడటం, చదవడం, రాయడం వంటి నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. విద్యార్థులను ఇంగ్లీష్ ఉపన్యాస పోటీలకు సన్నద్ధం చేయడంలోనూ ఆయన విశేష ప్రతిభ కనబరిచారు. గత సంవత్సరం రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ఉపన్యాస పోటీలో శివప్రియ అనే విద్యార్థిని ప్రథమ స్థానంలో నిలిచేలా ఆయన అందించిన శిక్షణ, మార్గదర్శకత్వం ప్రశంసనీయమైనది. ఫిన్లాండ్ విద్యా పర్యటనకు తనను ఎంపిక చేసిన విద్యాశాఖ ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్ మేడమ్‌కు, జిల్లా విద్యాశాఖాధికారిణి (ఆజుూ) మేడమ్‌కు, పాఠశాల ప్రిన్సిపాల్‌కు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటన ద్వారా ఫిన్లాండ్‌లోని ఆధునిక విద్యా విధానాలను, ఉత్తమ బోధనా పద్ధతులను తెలుసుకుని, వాటిని తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలకు ఉపయోగపడేలా తన బోధనలో అన్వయించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ ఎంపిక పట్ల వీజూా రంగనాథ శర్మ, పాఠశాల ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్, బిరుదు శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు...

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా కర్ర వెంకటరాం రెడ్డి..



**చొప్పదండి, సెప్టెంబర్ 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఉపాధ్యాయ దినోత్సవం2026 సందర్భంగా చొప్పదండి మండల స్థాయిలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవంలో ్గాూ రాగాంపేట స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు కర్ర వెంకటరాం రెడ్డి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ సరిత, మున్సిపల్ కౌన్సిలర్, వీజూా, ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా ఆయనకు పురస్కారం ప్రదానం చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి, బోధనా రంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ఆయనను అభినందించారు.

# కులాంతర వివాహాలు సమానత్వ సమాజానికి స్ఫూర్తి

**- కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్**

**- కుల వివక్షకు చరమగీతం పాడాలి**

**- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు పెండింగ్ ఎక్స్ గ్రేషియాను వెంటనే ఇవ్వాలి**

**- కలెక్టరేట్ ఎదుట కెవిపిఎస్ ధర్నా**






**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కులాంతర వివాహాలను ప్రోత్సహించి సమానత్వ సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని, కుల వివక్ష అణచివేతకు గురైన ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు చట్టం ద్వారా బాధితుల జీవితాలు భరోసాగా మారాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల బాధితులకు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాను తక్షణమే విడుదల చేయాలని, కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహక బహుమతులను వెంటనే అందించాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నందిపాటి మనోహర్ మాట్లాడుతూ.. అట్రాసిటీ అనేది కేవలం ఒక కేసు కాదు.. ఒక కుటుంబం ఎదుర్కొనే కన్నీటి కథ అని అన్నారు. కులం పేరుతో అవమానాలు, దాడులు, అణచివేతకు గురైన బాధితులకు చట్టం అండగా నిలవాల్సి ఉండగా, పరిహారం కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడటం బాధాకరమన్నారు. చట్ట ప్రకారం అర్హులైన బాధితులకు నిర్ణీత సమయంలో పరిహారం అందించి, వారి కుటుంబాలకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అట్రాసిటీ చట్టం పటిష్టంగా అమలైనప్పుడే దళితులు, గిరిజనుల్లో చట్టంపై విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. కేసుల నమోదు నుంచి పరిహారం చెల్లింపు వరకు ప్రతి దశలో జాప్యానికి తావులేకుండా ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. బాధితులకు న్యాయం ఆలస్యమైతే అది వారి గాయాలను మరింత లోతుగా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కులాంతర వివాహాలకు ప్రోత్సాహం.. కుల నిర్మూలనకు తొలి అడుగుకులాంతర వివాహాలు సమాజంలో కుల గోడలను బద్దలు కొట్టే సామాజిక మార్పుకు శక్తివంతమైన సాధనం అని మనోహర్ అన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న యువతీ యువకులను ప్రోత్సహించడం అంటే కేవలం నగదు ప్రోత్సాహకం ఇవ్వడం కాదని, కులరహిత సమాజం వైపు అడుగు వేసిన జంటలకు ప్రభుత్వం అండగా నిలవడం అని పేర్కొన్నారు. జిల్లాలో కులాంతర వివాహ ప్రోత్సాహక బహుమతి కోసం 671 మంది దరఖాస్తు చేసుకోగా, 222 మందికి రూ.5.55 కోట్లు మంజూరయ్యాయని, ఇంకా 449 మందికి రూ.11.22 కోట్ల 50 లక్షలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న మొత్తాన్ని వెంటనే విడుదల చేసి, అర్హులైన ప్రతి జంటకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కులం మనుషులను విడదీయకూడదు.. మానవత్వం మనుషులను కలపాలి అని పేర్కొన్న ఆయన, కులాంతర వివాహాలకు సామాజిక రక్షణ, ఆర్థిక భరోసా, ప్రభుత్వ ప్రోత్సాహం కల్పించాలని కోరారు. కులాల మధ్య గోడలు కూలి, సమానత్వం, సోదరభావం, మానవత్వం వెల్లివిరిసే సమాజ నిర్మాణానికి ప్రభుత్వం మరింత చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళిత నిరుద్యోగులకు ఆర్థిక సహకారం అందించడంలో జాప్యం, నిర్లక్ష్యం లేకుండా స్వయం ఉపాధి అవకాశాలను విస్తృతం చేయాలని కోరారు. విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన, సామాజిక భద్రత కల్పించినప్పుడే ఎస్సీ, ఎస్టీ వర్గాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అట్రాసిటీ బాధితులకు పెండింగ్‌లో ఉన్న పరిహారాన్ని తక్షణమే విడుదల చేయడంతో పాటు, కులాంతర వివాహితులకు ప్రోత్సాహక బహుమతులను అందించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే దళితులు, గిరిజనులను సమీకరించి పెద్దఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు ఎస్.కె. సైదులు, పగిడిపల్లి వెంకట్రావు, నందిపాటి పావని, ఏపూరి వరకుమార్, ఎస్. రాంబాబు, హెచ్. వెంకటేశ్వర్లు, మేడి భిక్షం, అయిలపోగు రామనాథం, హెచ్. పీరయ్య, గొర్రెముచ్చు శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

---

# చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

**- ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్రరావు**




**కల్లూరు, సెప్టెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఈనెల 13వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు ఉప్పల్ భగాయత్ లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల భూమిలో రాష్ట్ర మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ భవన సముదాయాల చారిత్రాత్మక నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం మరియు శ్రీనివాస కళ్యాణం జరుగుతుంది అని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి సీతా చందర్ రావు తెలిపారు. తదనంతరం ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి విచేయుచున్నారు అని తెలిపారు. కావున ఈ సమావేశానికి మన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య బంధు మిత్రులందరూ తప్పక విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతాచంద్రరావు కోరారు. ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, మండల కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాలు యువజన సంఘం, మహిళా సంఘం, సేవాదళ్, రాజకీయ విభాగం, విద్యా కమిటీల సభ్యులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్గొనాలని కోరారు.

# బీసీల హక్కుల కోసం ధర్మపోరాటం

**- శాస్త్రీయ బీసీ కులగణనతోనే సామాజిక న్యాయం సాధ్యం**

**- అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు, గౌరవ అధ్యక్షులు డాక్టర్ కెవి కృష్ణారావు**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయం దక్కాలంటే శాస్త్రీయమైన కులగణన నిర్వహించి, వారి వాస్తవ జనాభాను ఖచ్చితంగా నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు గౌరవ అధ్యక్షులు డాక్టర్ కేవీ కృష్ణారావు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. బీసీల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక-ఆర్థిక సాధికారత కోసం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బీసీల ధర్మపోరాట దీక్షల్లో భాగంగా శుక్రవారం ఈ కార్యక్రమంను ఉద్దేశించి డాక్టర్ కేవీ కృష్ణారావు మాట్లాడారు. దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జాతీయ జనగణనలో బీసీ కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం 2025 మే 1న నిర్ణయం తీసుకుని ప్రకటించిందని సంఘం నాయకులు తెలిపారు. అయితే కులగణనను సమగ్రంగా, శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించకుండా బీసీలకు సంబంధించిన కుటుంబాల లెక్కింపు, ప్రత్యేక బీసీ కాలమ్, ప్రతి కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ వంటి అంశాలను విస్మరిస్తే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను నిరసిస్తూ, బీసీలకు న్యాయం జరిగేలా శాస్త్రీయ, సమగ్ర కులగణన చేపట్టాలని కోరుతూ ఈ నెల 11న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో బీసీల ధర్మపోరాట దీక్షలు చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం పిలుపునిచ్చిందని తెలిపారు. ఇందులో భాగంగా ఖమ్మంలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ కేవీ కృష్ణారావు, జిల్లా అధ్యక్షులు బత్తిని మధు గౌడ్, గౌరవ అధ్యక్షులు బచ్చల పద్మాచారి, రాష్ట్ర కార్యదర్శి మోత్కూరి వెంకటేశ్వర చారి, జిల్లా ఉపాధ్యక్షులు పార్థసారథి, పుల్లూరు వెంకన్న, బాబు, నాగరాజు యాదవ్, గుడిగంటి వీరన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# గ్రామస్తులకు మాట ఇచ్చి మరిచిన ఎమ్మెల్యే అంటున్న గ్రామస్తులు .

**- శిథిలావస్థకు చేరిన ఆకేరు మత్తడి మరమ్మత్తులకు నోచుకునేనా అంటున్న గ్రామస్తులు.**

**- మత్తడిని సందర్శించి మాట ఇచ్చి వెళ్లారు పనులు కొనసాగలేదు అంటున్న ప్రజలు.**

**-ఎల్‌నీనో ప్రభావంతోఆకేరులో జీరో స్థాయికి చేరుకున్న నీటిమట్టం, పనులకు అనువైన సమయం అంటున్నారు.**









**తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆకేరు వాగు పై మత్తడిని నిర్మించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్నది. ఎంతటి ప్రవాహం వచ్చినా ఆనాడు నిర్మించిన ముత్తడి చెక్కుచెదరకుండా ఇంతకాలం ఉన్నది అంటే అప్పటి ఇంజనీర్ల పనితరూ వేరు అంటున్నారు పరిశీలకులు. గత నాలుగు సంవత్సరాల క్రితం మత్తడి మధ్య భాగంలో భారీ రంధ్రం ఏర్పడి వాగులో ఎగువన ఉన్న నీరు పూర్తిస్థాయిగా దిగువకు వెళ్ళిపోతున్న సమాచారాన్ని వెలుగులోకి తీసుకువచ్చింది పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్ మనోహర స్వామి. సానుకూలంగా స్పందించిన గత ప్రభుత్వ అధికారులు బిఆర్ఎస్ ప్రభుత్వంలో శిథిలావస్థకు చేరుకున్న మత్తడి భాగాన్ని రిపేరు చేసి రెండు గ్రామాల ప్రజలు అటు ఇటు మత్తడి పై వెళ్లే విధంగా అప్పటి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 2024 సంవత్సరంలో ఎగువన పడిన భారీ వర్షాలకు ఆకేరు వాగు మత్తడి పైనుండి 8 ఫీట్ల ఎత్తులో నీరు ప్రవహించటంతో ఆ నీటి ఒత్తడికి తట్టుకోలేక బురుజు పక్క ప్రాంతంలో కొంత మేరకు మత్తడి శిథిలావస్థకు చేరుకున్నది.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ మండలం లోని గుర్తుర్ గ్రామపంచాయతీలో గల ఆకేరు వాగు మత్తడిని సందర్శించారు. శిథిలావస్థకు చేరుకున్న మత్తడిని పరిశీలించి వర్షాకాలం అనంతరం మరమ్మతులు చేయిస్తానని గ్రామస్తులకు మాట ఇచ్చి వెళ్లారని ఐదు ఆరు నెలలు గడిచినప్పటికీ కూడా ఆకేరు వాగు పై శిథిలావస్థకు చేరుకున్న మత్తడి ప్రాంతం మరమ్మతులకు నోచుకోలేకపోయిందని గుర్తుర్ గ్రామంలోని ఎర్రబెల్లి గూడెం మిగతా గ్రామాలకు రహదారి కావడంతో మరోసారి వర్షం నీరు వస్తే పూర్తి స్థాయిలో కొట్టుకుపోయే అవకాశాలు ఉన్నాయని ఇప్పటికైనా అధికారులతో ఎమ్మెల్యేగా మీరు ఆదేశాలు జారీ చేసి మత్తడిని మరమ్మతులు చేయించే విధంగా చూడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. గత ప్రభుత్వం బిఆర్ఎస్ లో రైతులు తమ పంటలను కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కు తీసుకునే తీసుకు వెళ్లే విధంగా 17 కోట్ల రూపాయలతో వంతెన నిర్మాణం చేయిస్తామని శంకుస్థాపన కూడా చేశారు. అలాగే 12 కోట్ల రూపాయలతో నూతన ముత్తడిని నిర్మించేందుకు కూడా శంకుస్థాపన చేశారని గ్రామస్తులు గుర్తు చేస్తున్నారు. వాగుపై వంతెన నిర్మింప చేస్తే ఈ ప్రాంతా అనేక గ్రామాల రైతులు కేసముద్రం రైతు మార్కెట్ కు పంటలను తీసుకువెళ్లే విధంగా ఉంటుందని ఎమ్మెల్యేగా మీరు వంతెన నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

---

# కమ్యూనిస్టుల పోరాటంతోనే నిజాం పాలన అంతం

**- పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం**

**- సాయుధ పోరాట వారోత్సవాల్లో సిపిఐ నేత బాగం**







**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 11 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కమ్యూనిస్టుల పోరాటాలతోనే నిజాం రక్కసి పాలన అంతమైందని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లేకుంటే భారతదేశపు నడిబొడ్డున ఇప్పటికీ నిజాం రాజ్యం కొనసాగుతూనే ఉండేదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ప్రపంచ చరిత్రలోనే సువర్ణక్షరాలతో లిఖించదగిన ఈ మహోత్తర పోరాటంలో నాలుగువేల మంది అమరులయ్యారని అనేక గ్రామాలు విముక్తి చేయబడ్డాయని, దొరలు, జమీందార్ల పాలన అంతమైందని ఆయన తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను శుక్రవారం ఖమ్మం పాత బస్టాండ్ సమీపంలోని గిరిప్రసాద్ విగ్రహం వద్ద ప్రారంభించారు. పోరాట యోధుడు నల్లమల గిరిప్రసాద్ విగ్రహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పూలమాల వేయగా పార్టీ పతాకాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ... సాయుధ పోరాటం ఒక చారిత్రిక ఘట్టమన్నారు. తెలంగాణలో మీర్ ఉస్మాన్ అలీఖాన్ పాలన నిర్బంధాలు, వేధింపులు మధ్య సాగేదని ఎవరికి స్వేచ్ఛ లేదని నిజాం సైన్యాలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసేవన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దొరలు, భూస్వాములు ప్రజల చేత వెట్టి చాకిరి చేయించుకునే వారని భూమి మొత్తం వారి చేతుల్లోనే కేంద్రీకృతమైందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో 11 సెప్టెంబర్ 1947న రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూం మోహినుద్దీన్ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారన్నారు. సాయుధ పోరాటంలో సామాన్యులు సాయుధులై పోరాడారని మూడువేల గ్రామాలు భూస్వాముల చెర నుండి విముక్తి చేయబడ్డాయన్నారు. సాయుధ పోరాటం ద్వారా తెలంగాణలో భూమి పేదల పరంమైందని హేమంతరావు తెలిపారు. సాయుధ పోరాటం కేవలం నిజాం అంతానికి కాకుండా తెలంగాణలో ఒక నూతన సంస్కృతి, సాంప్రదాయానికి తెర లేపిందని ప్రజలు స్వేచ్ఛావాయువులను పీల్చారన్నారు. భూమి, భుక్తి, విముక్తి నినాదంగా సాగిన ఈ సాయుధ పోరాటంలో అనేక మంది అమరులయ్యారని వారి త్యాగాలు అజరామరమన్నారు. ఇప్పుడు దేశంలో అప్రకటిత నిర్బంధం కొనసాగుతుందని ప్రశ్నించే వారి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని హేమంతరావు -ఆరోపించారు. పేరుకు ప్రజాస్వామ్యం అమలులో ఉన్న నిర్ణయాలు అప్రజాస్వామికంగా ఉంటున్నాయని ఆయన తెలిపారు. ప్రభుత్వ తప్పిదాలపై ప్రశ్నిస్తే దిమాగి నక్సల్స్ గా ముద్ర వేసి నిర్బంధించే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఒక పక్క మతతత్వం పెరుగుతుండగా మరో పక్క ఆర్థిక అంతరాలు పెరిగి ఈ దేశంలో సంపద పోగుపడుతుందన్నారు. సమాజ రక్షణకు బడుగు, బలహీన వర్గాలకు అండగా పోరాటాలు సాగించేందుకు సాయుధ పోరాట చరిత్ర దోహదపడాలన్నారు. అనాటి అమరుల త్యాగాలను స్మరించుకుని భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని హేమంతరావు పిలుపునిచ్చారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సాయుధ పోరాట వారోత్సవాలు నాంది పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్కె జానిమియా, ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణకుమార్, మహ్మద్ సలాం, బిజి క్లెమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, దొండపాటి రమేష్, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహలక్ష్మి, తోట రామాంజనేయులు, కూచిపూడి రవి, ఏనుగు గాంధీ, మిడికంటి వెంకటరెడ్డి, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

---

# ఫలించిన నలుగురు జర్నలిస్టుల శ్రమ

**- అనలాగ్ (కల్తీ) పనీర్‌కు అడ్డుకట్ట.. గెజిట్ విడుదల**

**కల్తీ పన్నీర్ దందాపై వరుస కథనాలు,**

**అధికారుల దృష్టికి అక్రమ సరఫరా కేంద్రాలు**

**సికింద్రాబాద్ నుంచి తిరుమలగిరి, కుషాయిగూడ, హబ్సిగూడ, మేడిపల్లి వరకు**

**వెలుగులోకి తెచ్చిన వ్యవహారం..**

**ప్రభుత్వం స్పందించడంతో**

**కల్తీ పన్నీర్‌పై కఠిన చర్యలు**

**కల్తీ పన్నీర్ వ్యవహారంలో ప్రభుత్వం స్పందించడంపై జర్నలిస్టుల హర్షం**

> O/o Commissioner, Telangana
> Standards Authority for Food and
> Essential drugs (TG SAFE)
>
> No. 07/FSS/TG SAFE/2026 — Dated: 11.09.2026
>
> // **PRESS NOTE** //
>
> Sub: Food Safety and Standards Act, 2006 – Prohibition of manufacture, processing, storage, distribution, transportation and sale of analogue /non-dairy paneer being manufactured, stored, distributed or sold as "Paneer" or otherwise – Order Notified in official gazette – Issued.
>
> >>> <<<
>
> It is to inform that In exercise of the powers conferred under clause (a) of Sub-section (2) of Section 30 of Food Safety and Standards Act, 2006 and in the interest of public health, Commissioner of Food Safety, Telangana State issued orders prohibiting the manufacture, processing, packing, storage, distribution and sale of non-dairy/artificial paneer/analogue paneer in any form throughout the State of Telangana for a period of one year with immediate effect from 10.09.2026. The order is notified in the official gazette bearing No 807 Dated 10.09.2026
>
> The copy of the gazette notification is enclosed herewith. Hence, the same may be published in the Print and electronic Media for dissemination of information to the general public.
>
> Sd/-
> Commissioner
> Telangana Standards Authority
> for Food and Essential drugs (TG SAFE)
>
> Copy submitted to:-
> The Peshi of Commissioner, Telangana Standards Authority for Food and Essential drugs

**హైదరాబాద్ సెప్టెంబర్ 11(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ పన్నీర్ వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకురావడంలో నలుగురు జర్నలిస్టుల కృషి ఫలించింది. గౌటి రామకృష్ణ, బొడికె వాణి, గంగి కృష్ణ, సతీష్‌లు కలిసి కల్తీ పన్నీర్ తయారీ, ప్యాకింగ్, సరఫరాకు సంబంధించిన పలు అంశాలను పరిశోధనాత్మక కథనాల ద్వారా ప్రజల ముందుకు తీసుకువచ్చారు. పలు ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ విక్రయాలు, సరఫరా తీరును సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి దాడులు జరిగేలా సమాచారం అందించారు. **అధికార యంత్రాంగాన్ని కదిలించిన కథనాలు** సికింద్రాబాద్, తిరుమలగిరి, మేడిపల్లి, హబ్సిగూడ తదితర ప్రాంతాల్లో కల్తీ పన్నీర్ విక్రయాలు, సరఫరాపై సమాచారం సేకరించిన జర్నలిస్టులు సంబంధిత పోలీసు, ఫుడ్ సేఫ్టీ అధికారులకు వివరాలు అందించినట్లు తెలిపారు. ఎక్కడ తయారు చేస్తున్నారు. ఎక్కడ ప్యాకింగ్ చేస్తున్నారు. ఏ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. అనే అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా హబ్సిగూడ వీధి నంబర్ 8లో రోడ్డుపైనే పన్నీర్ ప్యాకింగ్ చేస్తున్నారన్న సమాచారాన్ని కూడా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు నలుగురు జర్నలిస్టులు పేర్కొన్నారు. అయితే సకాలంలో స్పందన లేకపోవడంతో పరిస్థితి మరింత తీవ్రమైందని కల్తీ పన్నీర్ మాఫియా సభ్యులు తమ అక్రమ దందాను అడ్డుకుంటున్నారని జర్నలిస్టులపైనే దాడులు చేశారని పేర్కొన్నారు. **ప్రభుత్వం సీరియస్.. కల్తీకి చెక్** కల్తీ ఆహార పదార్థాలపై వస్తున్న ఫిర్యాదులు, మీడియా కథనాల నేపథ్యంలో పోలీసు, ఫుడ్ సేఫ్టీ యంత్రాంగం వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. ఉన్నతాధికారుల దృష్టికి విషయం వెళ్లడంతో కల్తీ పన్నీర్ సరఫరాపై చర్యలు ముమ్మరమయ్యాయని పేర్కొన్నారు. కల్తీ పన్నీర్‌పై నియంత్రణకు ప్రభుత్వం స్థాయిలో చర్యలు చేపట్టడం ప్రజా ఆరోగ్య పరిరక్షణలో కీలక పరిణామమని గౌటి రామకృష్ణ, బొడికె వాణి, గంగి కృష్ణ, సతీష్ జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. కల్తీ పన్నీర్ సరఫరాకు అడ్డుకట్ట వేయడంలో అధికార యంత్రాంగం మరింత కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు. **కల్తీని ప్రశ్నిస్తే జర్నలిస్టులపైనే కేసులా.** ఒకవైపు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఆ నలుగురు జర్నలిస్టులు కల్తీ ఆహారంపై వరుస కథనాలు రాయడంతో పాటు, అధికారులకు సమాచారం అందిస్తుంటే, మరోవైపు తమపైనే కేసులు నమోదు కావడం బాధాకరమని నలుగురు జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు. హబ్సిగూడ వీధి నెంబర్ 8 లో కల్తీ పన్నీర్ సరఫరా, రోడ్డు పక్కన ప్యాకింగ్ జరుగుతోందన్న సమాచారాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలోనే కల్తీ పన్నీర్ సరఫరాదారుల విషయాలను తీసుకువచ్చి జర్నలిస్టుల పైననే దాడులు చేయడంతో పాటు ఆర్థిక రాజకీయ బలాన్ని ఉపయోగించి తమపై కేసులు నమోదయ్యాయని వారు పేర్కొన్నారు. కల్తీ వ్యవహారాన్ని ప్రశ్నించాల్సిన ఓయూ పోలీసులు జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం పట్ల ప్రజల్లోనూ చర్చ జరుగుతోందని వారు పేర్కొన్నారు. కల్తీ పన్నీర్ మాఫియా సభ్యులు జర్నలిస్టులపై దాడి చేయడం మహిళా జర్నలిస్ట్ అని చూడకుండా ఆమెపై దాడి చేయడంతో పాటు అసభ్య పదజాలాలతో దూషించి బలవంతంగా ఫోన్ లాక్కోవడం జరిగిందని, ఆ వీడియోలు సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో పోలీసు ఉన్నత అధికారులు సైతం ఆ వీడియోలని చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. జర్నలిస్టులపైనే దాడి చేసి వారిపైనే కేసులు పెట్టించారు అంటే ఇక కల్తీ పన్నీర్ మాఫియా బలం ఎంత గట్టిగా ఉందో ఉన్నత అధికారులకే తెలియాలి. అయితే ఈ వ్యవహారంపై సంబంధిత పోలీసు అధికారుల వివరణ కూడా వెలుగులోకి రావాల్సిన అవసరం ఉంది. **కేసులు పెట్టినా.. ప్రజా ఆరోగ్య పోరాటం ఆగదు** కల్తీ పన్నీర్ వ్యవహారం వెలుగులోకి రావడంతో పోలీసు ఉన్నతాధికారులు, ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవడంపై గౌటీ రామకృష్ణ, బొడికే వాణి, గంగి కృష్ణ, సతీష్ జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం కోసం తాము చేసిన కృషికి ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించడం సంతోషకరమని తెలిపారు. అయితే కల్తీని వెలుగులోకి తీసుకొచ్చిన జర్నలిస్టులను అధికారులు ఇబ్బందులకు గురిచేసే పరిస్థితులు ఏర్పడటం బాధాకరమన్నారు. పోలీసు శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులు సహకరిస్తే భవిష్యత్తులో మరిన్ని కల్తీ ఆహార కేంద్రాలను వెలుగులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. కల్తీ ఆహారంపై పోరాటం ఒక్క శాఖ బాధ్యత కాదని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు మీడియా, పోలీసు, ఫుడ్ సేఫ్టీ, ప్రభుత్వం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది. కల్తీ దందా వెనుక ఎవరున్నా, ఎంతటి పలుకుబడి ఉన్నా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.